తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

30 ఏళ్ళ ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026

కన్నుల పండువగా స్వామి అమ్మవార్ల కళ్యాణం

గుడిమల్లం ఆలయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం

ఏర్పేడు,ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం గుడిమల్లంలో జరుగుతున్న కుంబాభిషేకం కార్యక్రమాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామి అమ్మవార్ల కళ్యాణం కన్నుల పండువగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. గుడిమల్లం ఆలయంలో ఎన్నో సంవత్సరాల తరువాత కుంబాభిషేకం నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు అతిథులు, రాజకీయ నాయకుల సందడి చోటు చేసుకుంది. రాత్రి స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం ను కన్నుల పండువగా ఏర్పాటు చేసారు. ఆనందవల్లి సమేత పరశురామేశ్వరుని ఉత్సవర్లను వధూవరులుగా తీర్చి దిద్దారు. అలంకారాలు కళ్యాణోత్సవం నిర్వహణకు ఆలయ ఇఒ రామచంద్రారెడ్డి, ఛైర్మెన్ బత్తలగిరినాయుడులు శ్రీకాళహస్తీశ్వరాలయంలో అలంకారాల్లో అందెవేసిన చెయ్యిగా ప్రసిద్ది చెందిన సురేష్ గురుకుల్(సూరి)ను రప్పించారు.

కళ్యాణవేదికగా ముస్తాబు:

ఆలయ ఆవరణంతా కళ్యాణశోభతో ముస్తాబు చేసారు. విశాలమైన పందిళ్లు ఏర్పాటు చేసారు. కళ్యాణం సందర్బంగా సంప్రదాయాలు ఉట్టిపడేటట్లు ఆలయ ఆవరణను అరటి చెట్లతో మామిడి తోరణాళతో సంప్రదాయ ముగ్గులతో తీర్చి దిద్దారు. కళ్యాణానికి ఊరంతా సందడిగా మారింది. కళ్యాణ వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను ప్రతిష్టించారు. సంప్రదాయబద్దంగా ఆగమోక్తంగా స్వామి అమ్మవార్లను ప్రతిష్టించారు. హోమాలు నిర్వహించారు. సంప్రదాయం మేరకు కళ్యాణంను ఆలయ అర్చకులతో పాటు సూరి గురుకుల్ నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్‌కుమార్‌శర్మ వంశీకృష్ణ శర్మలు కళ్యాణోత్సవం నిర్వహించారు. కాగా స్వామి అమ్మవార్ల కళ్యాణం తిలకించటానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు తండోపతండాలుగా కదలివచ్చారు. కళ్యాణోత్సవం తరువాత వధూవరులను గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ రామచంద్రారెడ్డి, ఛైర్మెన్ బత్తలగిరి నాయుడు దంపతులు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఆ ఇద్దరి తీరుపై...

లోకేష్ ఆగ్రహం!

-పార్టీకి చెడ్డపేరు తేవద్దని హితవు

ప్రభాతవార్త-తిరుపతి:

ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ఇద్దరు దళిత ఎమ్మెల్యేల తీరుపై టిడిపి జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేష్ సీరియస్ అయినట్టు విశ్వసనీయంగా తెలిసింది. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, జి.డి నెల్లూరు ఎమ్మెల్యే,విఫ్ డాక్టర్ వి.ఎం థామస్ మీడియా ప్రకటనలు పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని లోకేష్ భావిస్తున్నారని సమాచారం. ఆదిమూలంపై ఒక మహిళ లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన నేపధ్యంలో ఆయనను పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సస్పెండ్ చేశారు. అక్కడి పార్టీ వ్యవహారాలు చూడటానికి శంకర్‌రెడ్డిని సమన్వయకర్తగా నియమించారు. దీనితో ఆదిమూలం పార్టీలో పట్టు కోల్పోయారు. అధికారులు కూడా ఆయనను పట్టించు కోవడం మానేశారు. ఈ నేపద్యంలో ఆదిమూలం కుమారుడు సుమన్ ఇటీవల తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో చంద్రబాబు, లోకేష్‌పై ప్రత్యక్ష ఆరోపణలు చేశారు. తాము ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బు తిరిగి ఇచ్చేస్తే తన తండ్రి పదవికి రాజీనామా చేస్తారని సవాలు విసిరారు. దీనిపై పార్టీ నేతలు విమర్శలు సంధించడంతో రెండు రోజులు క్రితం ఆదిమూలం మీడియా సమావేశం పెట్టి పార్టీపై విమర్శలు సంధించారు. దళితుడిని కావడం వల్లే తనను వేధిస్తున్నారంటూ ఆరోపణలు చేశారు. ఆయనను ఇప్పటికే పార్టీ నుంచి సస్పెండ్ చేసి ఉన్నందున ఆచి తూచి చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్టు తెలిసింది.ఇదిలా ఉండగా జి.డినెల్లూరు ఎమ్మెల్యే థామస్ గురువారం నియోజక వర్గ పర్యటనలో భాగంగా కొందరు టిడిపి నేతలపై విమర్శలు సంధించారు. దళితులు స్వంత డబ్బు ఖర్చు పెట్టి గెలిచినా అగ్రకులాల అడుగులకు మడుగులు వత్త వలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గెలిచినప్పటి నుంచి ఒక వర్గం నాయకులు అణచివేతకు పాల్పడుతు న్నారని ఆరోపణలు సంధించారు. ఈ నేపద్యంలో లోకేష్ థామస్ ను హెచ్చరించి నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. దీనితో థామస్ లోకేష్‌కు సంజాయిషీ పంపినట్టు ఆయన సన్నిహితులు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ ఇద్దరు దళిత ఎమ్మెల్యేలు తమ అనుచరుల ద్వారా చెన్నైకి ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా చేయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వాటిని అడ్డుకున్న వారిపై కులం కార్డు ప్రయోగించి భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కొందరు అంటున్నారు. వైసిపి ఎమ్మెల్యేగా ఉన్న ఆదిమూలం పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డితో విభేదించి ఎన్నికల సమయంలో టిడిపిలో చేరి పోటీచేసి గెలిచారు. చెన్నైలో సంతాన సాఫల్య ఆసుపత్రి నిర్వహిస్తున్న డాక్టర్ థామస్ ఎన్నికలకు ఏడాది ముందు పార్టీలోకి వచ్చి టిక్కెట్టు పొంది విజయం సాధించాడు. ఇలాంటి వలస పక్షుల వల్ల పార్టీకి నష్టం కలుగుతోందని సీనియర్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కుటుంబాన్ని మింగేసిన ఆన్‌లైన్ రమ్మీ

-అప్పుల భారంతో అవమానంతో పైలోకానికి

ఐదుగురి మృతి చెందిన వారి ఫైల్ ఫోటో

తిరుపతి,ఏప్రిల్ 24ప్రభాతవార్త: అనుకున్నరీతిలో సాగిపోయే వ్యాపారం వదలి ఏకంగా మితిమీరిన వ్యసనం ఆన్‌లైన్ రమ్మీకి అలవాటుపడిన వ్యసనపరుడు కుటుంబాన్ని బలిచేసి తానూ ప్రాణాలు తీసుకున్న ఘటనలో పోలీసులు నిజాలు వెలికితీశారు. ఎక్కడా అప్పులు లేకపోవడం..ఉన్నంతలో కుటుంబం సాఫీగా సాగిపోతున్న సమయంలో ఆన్‌లైన్ రమ్మీకి బానిసై కుటుంబాన్ని బలితీ సుకున్నాడు. తిరుపతి జిల్లా నగరి నియోజకవర్గం నారాయణవనం మండలం వెంకటకృష్ణ పాలెంలో విషాద ఘటన వెనుక వాస్తవాలను పోలీసులు రాబట్టారు. నెలకొన్న మిస్టరీని వీడించారు. ఆన్‌లైన్ రమ్మీ వ్యసనంతో అప్పులపాలై ఈ ఘాతుకానికి మోహన్ పాల్పడినట్లు తేల్చారు. ఇంట్లో ఉన్న తల్లి, భార్యను తొలుత బుధవారం మధ్యాహ్నం హత్య చేసి ఆపై ఇద్దరి బిడ్డల ప్రాణాలు బలితీశాడు. చివరకు తానూ రైలుక్రిందపడి ప్రాణాలో కోల్పోయాడు. ఒకే కుటుంబంలో ఐదుగురి మృతి కేసు మిస్టరీ వీడించారు. ఆన్‌లైన్ రమ్మీ వ్యసనం, అప్పుల భారంతోనే ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. కొంతకాలంగా ఆన్‌లైన్ రమ్మీకి బానిసైన మృతుడు మోహన్ చివరకు 40 లక్షల వరకు అప్పులు చేసినట్లు పోలీసుల విచారణలో తెలిసింది. ఉన్న ఆస్తులు, బంగారం అమ్మి అప్పులు తీర్చినా, ఇంకా అప్పుల ఊబిలోనే కూరుకుపోయాడు. ఈ ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవని సమాచారం. ఈ క్రమంలోనే ఈ దారుణానికి పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. తండ్రి రైల్వే ఉద్యోగి కావడంతో ఆయన మరణానంతరం వచ్చిన ఉద్యోగాన్ని కూడా మోహన్ వదిలేశాడు. అతని భార్య హరిత బ్యూటీపార్లర్, టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఐదు మృతదేహాలకు గురువారమే పోస్ట్‌మార్టమ్ నిర్వహించి, స్వగ్రామంలో అంత్యక్రియలు జరిపారు.

శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టలో అవకతవకలు

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: కురుబ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ట ఏర్పాటులో జరిగి నటువంటి ఆడిటింగ్‌తో కూడిన అకౌంట్స్ సభ్యులకు తెలియ జేయకుండా, మంగిరి రెడ్డప్ప, విగ్రహ స్థాపన కన్వీనర్లు అయినటు వంటి వెంకటప్ప, పోతప్ప, నంజు ఒడప్ప, వలిగట్ల వెంకట రమణ, కొల్లెరెడ్డి కుమార్ అను నేను కన్వీనర్‌గా పేరుకు మాత్రమే ఉన్నానని, వాళ్ళు కులం పేరుతో విరాళాలు సేకరించిన సొమ్ముని తినేశారని కొల్లే ఆరేళ్ల రెడ్డి కుమార్ ఆరోపించారు. విగ్రహ స్థాపనకు సేకరించిన విరాళాలు బ్యాంకులో జమ చేయకుండా, స్వతహాగా, విచ్చలవిడిగా ఖర్చు చేశారని, నోటి లెక్కల ద్వారా ఆడిట్ చెబుతున్నారని తిరుమల తిరుపతి కురుబ కుల సేవా సంఘం అధ్యక్షులు కొల్లే ఆరేళ్ల రెడ్డికుమార్ ఆరోపించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన కమిటీ ఏర్పాటు అయ్యేంత వరకు కుల సంఘం పేరుతో ఎటువంటి సన్మాన కార్యక్రమాలు, బహిరంగంగా ఒక సంఘం పేరుతో నిర్వహించవద్దని చెప్పారు.సంఘంలోని కొంతమంది వ్యక్తులు కులం పైన అభిమానంతో విరాళాలను ఇస్తే, అటువంటి దాతల సొమ్మును దుర్వినియోగం చేసే హక్కు విగ్రహ స్థాపన కమిటీకి లేదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వల్లిగట్ల వెంకటరమణ, అధ్యక్షులు కే రెడ్డి కుమార్, కోశాధికారి ఆవుల రవీంద్ర, కొల్లె ఇంద్ర కుమార్, రాచపల్లి రమేష్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ స్వార్థంతోనే బిల్లులను అడ్డుకున్న ప్రతిపక్షాలు

- నియోజకవర్గాల పునర్విభజన జరిగితేనే మహిళా రిజర్వేషన్లకు న్యాయం

- ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: రాజకీయ స్వార్థంతోనే ప్రతిపక్షాలు మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను అడ్డుకున్నాయని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ధ్వజ మెత్తారు. కేంద్రంలో అధికారం సాగిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని చట్టబద్ధత కోసం లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టా యన్నారు. చిత్తూరు ఎంపీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విలేకరులతో మాట్లాడుతూ నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగితేనే మహిళా రిజర్వేషన్లకు న్యాయం చేయగల మన్నారు. అలాగే మహిళా రిజర్వేషన్, డిలిమిటేషన్ బిల్లులకు చట్టబద్ధత కల్పించడం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరుగదని ఎంపీ స్పష్టం చేశారు. ఈ రెండు బిల్లులపై పూర్తి అవగాహన వుండటంతోనే సిఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్‌లు మద్దతు తెలిపారన్నారు. ప్రతిపక్షాలు రాజకీయ కక్షతో స్వార్థ ప్రయోజనాల కోసం మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అన్యాయమన్నారు. ఈ బిల్లులపై విపక్షాలకు అవగాహన లేకపోవడం విచారకరమన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో ఆమోదం పొందినపుడు అందులో ఒక క్లాజును రూపొందించారని ఎంపీ గుర్తు చేశారు. జనాభా లెక్కల సేకరణ పూర్తయ్యాక డీలిమిటేషన్ ప్రాతిపదికన నూతన రిజర్వేషన్ బిల్లు రూపొందించి అమలు చేయడమే ఆ క్లాజ్ యొక్క ఉద్దేశమన్నారు. ఆ మేరకు డీలిమిటేషన్ బిల్లుతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 1971 నుండి పార్లమెంటు సభ్యుల సంఖ్య పెరగలేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలని ప్రయత్నిస్తే ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం మోకాలడ్డు తున్నాయన్నారు. ఈ ప్రక్రియ ముందుకు సాగడానికి ప్రత్యామ్నాయం చూపాలని ఎంపీ సూచించారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితేనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు పూర్తి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్, కోదండ యాదవ్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్2026కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

-నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ -నేడు జిల్లాలో 17 కేంద్రాలలో పాలిసెట్ -మీడియాతో కోకన్వీనర్ డాక్టర్ వై.ద్వారకనాథ్

తిరుపతి విద్య,ఏప్రిల్ 24 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా 17 పరీక్షా కేంద్రాలలో శనివారం నిర్వహించనున్న పాలిసెట్2026 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై ద్వారకనాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షను అత్యంత క్రమశిక్షణతో, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరుగు తుందని, సమయపాలన విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని ఖచ్చితంగా హెచ్చరి ంచారు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 5143 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకా నుండగా, వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ అబ్జర్వర్లను నియమించినట్లు చెప్పారు. విద్యార్థులు ఉదయం 10 గంటలకల్లా పరీక్షా కేంద్రాలకు చేరుకుని అవసరమైన ధృవీకరణ ప్రక్రియలు పూర్తి చేసుకోవాలని సూచించారు. హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డు లేదా ఇతర చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. అదనంగా పెన్, పెన్సిల్, ఎరేజర్ వంటి అవసరమైన వస్తువులు మాత్రమే అనుమతించబడతాయని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులు కేటాయించిన పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోలేకపోతే, సమీపంలోని కేంద్రంలో హాల్ టికెట్ చూపించి పరీక్ష రాసేలా ప్రత్యేక సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. ఇది విద్యార్థులకు ఉపశమనం కలిగించే నిర్ణయమని తెలిపారుపరీక్షను సజావుగా, ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకున్నామని, విద్యార్థులు నిబంధనలు పాటించి పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.

తిరుపతి యాత్రికులకు సౌలభ్యంగా

త్వరలో అమృత్ భారత్

-విశాఖనుండి నడిపేందుకు సన్నాహాలు

ప్రభాతవార్త-తిరుపతి:

ప్రసిద్ద పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవారి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్యతో బాటు రైల్వేశాఖ కూడా మరిన్ని రైళ్ళను నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. ఇప్పటికే సికింద్రాబాద్-తిరుపతి మధ్య వందేభారత్ రైలు నడుస్తుండటంతో ఈ రైలు యాత్రికులకు ఎంతో సౌకర్యంగా ఉంది. ఇక త్వరలో విశాఖ-తిరుపతి మధ్య అమృత్ భారత్ రైలుకూడా రానుందని తెలుస్తోంది. తిరుపతికి వచ్చే ప్రయాణీకుల సౌలభ్యం కోసం వందేభారత్ రైలు కేటాయించాలనే డిమాండ్ పెండింగ్‌లో ఉంది. ఈ రూట్ లో వందే భారత్ స్లీపర్ కేటాయించాలనేది రైల్వేశాఖ ఆలోచన. అయితే త్వరలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పెరుగుతున్న ఆదరణతో విశాఖ -తిరుపతి మధ్య కొత్తగా దీన్ని నడపాలని కార్యాచరణ ఉన్నట్లు తెలుస్తోంది.దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం తక్కువ చార్జీతో అమృత్‌భారత్ రైలు కూడా అందుబాటులోకి వస్తే సామాన్య,మధ్యతరగతి వర్గాలకు కొంత ఊరటకలిగించినట్లేనని చెబుతున్నారు. విశాఖ నుంచి తిరుపతికి వందే భారత్ రైలు నడపాలని పలు మార్లు ఎంపీలు రైల్వే శాఖను కోరారు. విశాఖ -తిరుపతి మార్గంలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రానుందనేది రైల్వే వర్గాల కథనం. ఇప్పటికే తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు ఈ మార్గంలో నడుస్తోంది.

వైద్య, విద్య, పరిశోధన రంగాల్లో ... అగ్రగామిగా స్విమ్స్

- స్విమ్స్ 14వ స్నాతకోత్సవంలో యన్.యం.సి ఛైర్మన్ డా. అభిజిత్ చంద్రకాంత్ షేత్

- స్విమ్స్‌లో అత్యున్నత వైద్య ప్రమాణాలు టిటిడి ఇవో ముద్దాడ రవిచంద్ర

స్విమ్స్ 14వ స్నాతకోత్సవంలో ప్రముఖులు

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) రోగులకు వైద్య సేవలందించడం, వైద్య విద్య పరిశోధన రంగాల్లో అగ్రగామిగా ఉందని నేషనల్ మెడికల్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ అభిజత్ చంద్రకాంత్ షేత్ తెలిపారు. స్విమ్స్ 14వ స్నాతకోత్సవం శుక్రవారం ఉదయం 11.00 గంటలకు, టిటిడి మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి తిరుమల తిరుపతి దేవస్థానాల పాలకమండలి కార్య నిర్వాహణాధిగారి ముద్దాడ రవిచంద్ర అధ్యక్షత వహించారు. ఎన్.టి.ఆర్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డా. చంద్రశేఖర్, తిరుమల తిరుపతి దేవస్థానములు బోర్డు సభ్యులు, స్విమ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ఎన్. సదాశివరావు, ముఖ్య అతిథిగా న్యూఢిల్లీలోని నేషనల్ మెడికల్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ అభిజాత్ చంద్రకాంత్ షేత్, ఏ.పి. మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా. శ్రీహరి రావు, స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్, స్విమ్స్ డీన్ డా. అలోక్ సచిన్, ఇన్చార్జ్ రిజిస్ట్రార్ డా. శిల్పా కడియాల, స్విమ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు సర్జికల్ అంకాలజి విభాగాధిపతి డా.హెచ్. నరేంద్ర అనస్థీషియా ప్రొ.డా.జానకి సుభద్ర సంయుక్తంగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ అభిజాత్ చంద్రకాంత్ షేత్ మాట్లాడుతూ స్నాతకోత్సవం కేవలం ఉత్సవం కాదు, వైద్య విద్యార్థుల జీవితంలో ఒక కీలకమైన మైలురాయి అని తెలిపారు. మీరు ఇకపై ప్రాణాలను కాపాడే బాధలను తగ్గించే, మానవ గౌరవాన్ని నిలబెట్టే వైద్యులుగా ఎదుగుతున్నారని అన్నారు. సంస్థ అందిస్తున్న ఆధునిక వైద్య సేవలు, పరిశోధన, నైపుణ్యం గల వైద్యులను తయారు చేయడంలో స్విమ్స్ పాత్రను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పట్టభద్రులకు ఆయన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ వైద్య వృత్తిలో మీరు నైతిక విలువలు, కరుణ, నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు.తిరుమల తిరుపతి దేవస్థానముల ఈవో ఎం. రవిచంద్ర మాట్లాడుతూ 1993లో శ్రీ నందమూరి తారక రామారావు ఆలోచనతో ప్రారంభమైన సంస్థ స్విమ్స్ అని, 1995లో విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకుందని చెప్పారు. 2014లో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రారంభమై, మహిళా వైద్య విద్యకు కొత్త దిశను చూపిందన్నారు. స్విమ్స్ ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌తో పాటు పొరుగు రాష్ట్రాలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ యూరాలజీ, క్యాన్సర్ చికిత్స వంటి విభాగాల్లో సమగ్ర సేవలను అందిస్తోందన్నారు. ఎన్.టి.ఆర్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ శ్రీవారి పాదాలచెంత ఉన్న స్విమ్స్ వైద్య విద్యను అభ్యసించడం విద్యార్థులు పూర్వజన్మ సుకృతమన్నారు. పట్టాలు అందుకున్న వైద్యులు పేదరోగులకు అత్యుత్తమ వైద్యసేవలందించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ స్విమ్స్‌కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు శ్రీవారి ఆశీస్సులు అందుతున్నట్లు పేర్కొన్నారు. శ్రీ నందమూరి తారకరామా రావు ప్రారంభించిన స్విమ్స్ అభివృద్ధికి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎనలేని సహకారం అందిస్తున్నారని వెల్లడించారు. అలాగే స్విమ్స్ హాస్పిటల్ అభివృద్ధికి పాలకమండలి ద్వారా అదనంగా 60కోట్లు మంజూరు చేసిన టి.టి.డి. ఛైర్మన్ బి.ఆర్. నాయుడుకి, ఈ.వో ముద్దాడ రవిచంద్రకి ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు బోర్డు సభ్యులు, స్విమ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ఎన్.సదాశివ రావు మాట్లాడుతూ పింక్ బస్ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించి క్యాన్సర్ ముందస్తు అవగాహన కార్యక్రమాలు, ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో 548 మంది విద్యార్థులకు డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేట్ వట్టాలు అందజేశారు. వీరిలో యూనివర్శిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వైద్య విద్యార్థులకు 18 మందికి గాను 16 మంది వైద్యులకు బంగారు పతకాలు, ఒకరికి మెరిట్ సర్టిఫికెట్, మరొకరికి నగదు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా స్నాతకోత్సవానికి విచ్చేసిన అతిథులను శాలువ, శ్రీవారి ప్రతిమతో కూడిన జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా రామ్, డా.అల్లాడి మోహన్, వివిధ విభాగాధిపతులు, కళాశాల ప్రిన్సిపాల్స్, వైద్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో ఈడి సోదాలు

-మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇంట్లో విస్తృత తనిఖీలు

తిరుపతిరూరల్, ఏప్రిల్24 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం తుమ్మలగుంటలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) అధికారులు విస్తృత సోదాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుండి ప్రారంభమైన తనిఖీలు రాత్రి వరకు కొనసాగాయి. చెవిరెడ్డి కుటుంబ సభ్యులో ఎవరు అందుబాటులో లేనందు ఈడి అధికారులు నిరీక్షించారు. మధ్యాహ్నం చెవిరెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందుబాటులోకి వచ్చి ఈడి అధికారులకు సహకరించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం వ్యాపారంలో జరిగిన అక్రమాలపై సిట్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఈడి రంగంలోకి దిగినట్లు తెలిసింది. మద్యం తయారీ సంస్థల నుంచి భారీగా నగదు వసూలు చేసి, దారి మళ్లించినట్లు ఆరోఫణలు నేపథ్యంలో ఈ కేసు నమోదైంది. చెవిరెడ్డి నివాసం వద్ద భారీ పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఎవరూ లోపలికి వెళ్లకుండా బయటకు రాకుండా ఈడి అధికారి బి.ఎన్.రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పలు రికార్డులను పరిశీలించినట్లు తెలిసింది.

రికార్డుల పరిశీలన...స్వాధీనం చేసుకునే అవకాశం:

ఇప్పటికే సిట్ అధికారులు నిర్వహించిన సోదాల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈడి బృందం అదే కేసుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై దృష్టి సారించి రికార్డులను సవింంగా పరిశీలిస్తుంది. ఈ కేసులో ఆరోఫణలు ఎదుర్కొంటున్న ఇతర వ్యక్తులైన రాజ్ కసిరెడ్డి, ధనంజయరెడ్డి, బాలాజీ గోవిందప్ప, విజయ సాయిరెడ్డి నివాసాల్లో కూడా ఏక కాలంలో ఈడి సోదాలు నిర్వహించినట్లు సమాచారం. సోదాల్లో ఏమేమి స్వాధీనం చేసుకున్నారు... కేసు పురోగతి ఎలా ఉంటుందన్న దానిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం విచారణ కొనసాగుతుంది.

ఈడి సోదాలు సహజమే : మోహిత్‌రెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న మోహిత్‌రెడ్డి

తిరుపతిరూరల్, ఏప్రిల్24 ప్రభాతవార్త: తిరుపతి రూరల్ తుమ్మలగుంటలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నివాసంలో శుక్రవారం ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడి) అధికారులు నిర్వహించిన సోదాలపై ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పందించారు. సిట్ నుంచి ఈడికి కేసు బదలాయింపు జరిగిన సందర్భంలో ఇలాంటి సోదాలు నిర్వహించడం సహజమేనని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మోహిత్‌రెడ్డి ఈడి అధికారులు అడిగిన ప్రతి ప్రశ్నకు పూర్తిగా సహకారం అందిచామని చెప్పారు. అవసరమైన అన్ని పత్రాలు, రికార్డులను అధికారులకు అప్పగించినట్లు వెల్లడించారు. సోదాల సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమన్వయంతో వ్యవహరిం చామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎలాంటి తప్పు చేయలేదని, ఆయన తనయుడు మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజా నిజాలు నెమ్మదిగా వెలుగులోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విచారణకు పూర్తిగా సహకరిస్తామని, చట్టపరమైన ప్రక్రియను గౌరవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ మాజీ మండలాధ్యక్షుడు మూలం చంద్రమోహన్‌రెడ్డి, పేరూరు మాజీ సర్పంచ్ దామినేటి కేశవులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవ పర్యవేక్షకులుగా

విశ్రాంత సీనియర్ అధికారులు

-సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరించేలా చర్యలు-టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి

తిరుమల,ఏప్రిల్ 24ప్రభాతవార్తప్రతినిధి: విశ్రాంత సీనియర్ అధికారులను శ్రీవారి సేవ పర్యవేక్షకులుగా వినియోగించే అంశంపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి సూచించారు. భక్తులకు ఇతోధికంగా సేవలం దిస్తున్న శ్రీవారి సేవకుల పనితీరుకు సమర్థత ఆధారంగా రేటింగ్ చేసే విధానం పారదర్శకంగా అమలు చేయాలని తెలిపారు. శ్రీవారి సేవ కార్యకలాపాలపై అదనపు ఈఓ వెంకయ్య చౌదరి శుక్రవారం సాయంత్రం తిరుమల పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. శ్రీవారి సేవకులకు సేవల కేటాయింపు, భక్తులకు సేవలు అందించే విధానంపై సేవకుల నుండి ఫిర్యాదులు అందితే తక్షణ పరిష్కారం వంటి అంశాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ సమా వేశంలో సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలులోకనాథం, భాస్కర్, సోమన్నారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, రమాకాంత్, పిఆర్వో (ఎఫ్ఏసీ) నీలిమ, ఐటీ డిప్యూటీ జీఎం వెంకటేష్ నాయుడు పాల్గొన్నారు.

పాలిసెట్ ఎంట్రెన్స్‌కు మూడు పరీక్షా కేంద్రాలు

కుప్పం, ఏప్రిల్ 24ప్రభాతవార్త: పాలిసెట్ 2026 ప్రవేశ పరీక్షకు సంబంధించి కుప్పంలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు కోఆర్డినేటర్, ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణారావు తెలిపారు. కుప్పం బాలుర, బాలికల హైస్కూళ్లు, స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో సెంటర్లు ఏర్పాటుచేశామన్నారు. అభ్యర్థులు ఉదయం 10గంటలకు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కో ఆర్డినేటర్ బి.ప్రవీణ్‌కుమార్, టౌన్ పరిశీలకులు చెన్నకేశవ ప్రసాద్, సెంటర్ల ఇన్‌చార్జ్‌లు మల్లపరాజు, సయ్యద్ హుసేన్, లోకేశ్వర్ పాల్గొన్నారు.

189 కొత్తపల్లె పంచాయతీలో రి సర్వే గ్రామసభలు

గుడిపాల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: మండలంలోని 189 కొత్తపల్లి గ్రామపంచాయతీలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ రూప మండల సర్వేయర్ గోపి మరియు సిబ్బంది గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రీ సర్వేపై రైతులకు అవగాహన కల్పించడానికి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ప్రతి ఒక్కరు తమ పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ లను సంబంధిత విఆర్ఓ వద్ద అందజేయాలన్నారు. సర్వే నిర్వహించబోతున్న రైతులకు ముందుగానే సమాచారం ఇవ్వడం జరుగుతుందని, రీ సర్వే జరుగుతున్న రోజున రైతులు అందుబాటులో ఉండాలన్నారు కార్యక్రమంలో సిబ్బంది కూటమి నాయకులు సోమనాథ్ గౌడ్ రమేష్ చల్ల ప్రజలు పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో గ్రామసభ

పుల్లంపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: మండల పరిధిలోని టీ కమ్మపల్లి, రెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం గ్రామ సభలో నిర్వహించారు సర్పంచుల పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారు టీ కమ్మపల్లి, రెడ్డిపల్లి, గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారిగా మండల వ్యవసాయ అధికారి ఎస్.ప్రవీణ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామసభలలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ బాధ్యుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు హాజరై ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో తాగునీరు శానిటేషన్ విద్యుత్ దీపాలు తదితర వంటి సమస్యలు వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు.

ఘనంగా ముగిసిన గంగమ్మ జాతర



రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 24ప్రభాతవార్త: రైల్వే కోడూరు పట్టణంలోని పాత బజార్ నందు జరిగిన గంగమ్మ తల్లి జాతర వైభవముగా ముగిసినట్లు జాతర నిర్వాహకులు తెలిపారు. బుధవారం నుండి ప్రారంభమైన గంగమ్మ జాతర శుక్రవారంతో ముగిసి నట్లు వారు తెలిపారు. పట్టణంలో జాతరను పురస్కరించుకొని అత్యంత విద్యుత్తు దీపాలంకరణ, వివిధ రూపాల కళాకారులను మరియు డప్పు వాయిద్యాలతో రంగ రంగ వైభవంగా గంగమ్మ జాతరను ముగించినట్లు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున అమ్మవారిని జల్దిలోకి సాగనంపారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు పట్టణమే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భారీగా ప్రజలు పాల్గొనడం విశేషం.

పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఉచిత విద్య

రైల్వే కోడూరు రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : ఈ సంవత్సరం నుంచి 2027 విద్యా సంవత్సరానికి గాను ఉచిత విద్య, భోజన వసతి కోసం రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని పేద బ్రాహ్మణ విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏపీ బ్రాహ్మణ సేవా సంఘం సమైక్య సలహా సంఘం రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ బండా ఆత్మకూరు సుదర్శన్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ నుంచి పీజీ వరకు చదవదలుచుకున్న బ్రాహ్మణ విద్యార్థులు తమ దరఖాస్తులను 9391201528 వాట్సాప్ నెంబర్‌కు పంపించవలసిందిగా తెలిపారు.

రికార్డు తారుమారుపై తహసిల్దారుకి ఫిర్యాదు

పెనగలూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండల రెవెన్యూ కార్యాలయంలో రికార్డుల తారుమారుపై తీవ్ర ఆరోపణలు వెలుగు చూశాయి. తిరుమల రాజుపేట గ్రామానికి చెందిన తాళ్లపాక గంగమ్మ, సర్వే నంబర్ 493/1లో ఉన్న సుమారు 74 సెంట్ల ప్రభుత్వ భూమిని గత పదేళ్లుగా సాగుచేసుకుంటూ వస్తున్నట్లు తెలిపారు. అయితే ఇటీవల అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తప్పుడు రికార్డులు సృష్టించి భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ అంశంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వీఆర్వో ప్రతాప్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ప్రస్తుత తహసీల్దార్ సుమనికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం

పెనగలూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలోని రైతుసేవ కేంద్రాల సిబ్బందికి, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మరియు రైతుసేవ కేంద్రాల పరిధిలో ఎంపిక చేసిన ఛాంపియన్ రైతులకు రెండు రోజులు వివిధ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పై మండల వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో ప్రదర్శన పద్ధతుల ద్వారా చేసి చూపించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా పెల్లెటిసేషన్, బీజామృతం, ద్రవ, ఘన ద్రవజీవమృతం తయారీ విధానం, వాటి తయారీకి కావలసిన పదార్థములు, వాటి వలన భూమికి కలిగే ప్రయోజనాలు అవి చేయడంలో చేయవలసినవి, చేయకూడని పనులు గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లక్ష్మీదేవి వివరించారు. తరువాత సిబ్బందికి పి. యం.డి.ఎస్ వలన భూమి సారవంత అవుతుంది. భూమిలో నీటి నిల్వ పెరుగుతుంది.

అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా చిట్టిబాబు నియామకం.

రైల్వే కోడూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త. రైల్వే కోడూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా మంకు చిట్టి బాబును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం న్యాయశాఖ మంత్రి శుక్రవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా తాత్కాలికంగా రైల్వే కోడూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో పనిచేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం శుక్రవారం మూడు సంవత్సరాల పాటు పెర్మనెంట్ ప్రభుత్వ ఏజీపీగా ఆయన్ను నియమిస్తూ కోడూరు కోర్టుకు నియమించడం జరిగింది. కూటమి ప్రభుత్వం తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా న్యాయవ్యవస్థలో ప్రజలకు సమన్యాయం కల్పించి తమ వృత్తి బాధ్యతలను నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తానని లాయర్ చిట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు కోర్టులోని న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు హర్షం వెల్లబుచ్చారు.

శివయ్యసేవలో టిటిడి బోర్డు సభ్యుడు

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 24 ప్రభాతవార్త: వాయులింగేశ్వ రుడు సన్నిధిలో శుక్రవారం టిటిడి బోర్డు సభ్యుడు మహీధర్‌రెడ్డి స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ జనసైనికులు సాదరంగా ఆహ్వానించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. బోర్డు చైర్మెన్ సాయి ప్రసాద్ వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

వివాహ వ్యవస్థలో సంస్కరణలకు సహకరించండి

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ఇస్లాం మతం మన ఇష్టమొచ్చినట్లు నడుచుకునేది కాదని అల్లాహ్‌చే పంపబడిన దివ్యఖుర్‌ఆన్‌లో మానవుడు ఏమి ఆచరించాలి? ఏమి ఆచరించకూడదో స్పష్టంగా పేర్కొన బడి ఉందని దానిని అనుసరిస్తూ మనం ముందుకు పోవాలని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు.శుక్రవారం జామియా మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా పలు కీలక అంశాలను వివరించారు.మనల్ని సృష్టించి సకల సదుపాయాలు కల్పించిన అల్లాహ్‌ను విస్మరిస్తున్నామని అదే నేడు మన సమస్యలకు మూలమని వివరించారు. మన అచరించాల్సిన విధి విధానాలను ఆదేశించిన అల్లాహ్ వాటి ఆచరణకు ప్రవక్తను పంపారన్నారు.ఆయన ఆచరించిన విధి విధానాలను అచరిస్తూ అల్లాహ్ కృపకు పాత్రులై స్వర్గస్తులు కావాలని రేహాన్ సూచించారు.
నేడు మనం సంప్రదాయాలను విస్మరించి ప్రవక్తలు ఆచరించిన విధానాలకు స్వస్తి చెప్పి ఆచారాల ముసుగులో మన సొంత నిర్ణయాలతో పాపాల ఊబిలో కూరుకు పోతున్నామని గమనించాలన్నారు. మరో కీలక నిర్ణయం వివాహాల సందర్భంగా బ్యాండ్ బాజాలు,నాట్యాలు,బాసికాలు నిషేధించబడ్డాయని వివరించారు. వీటిని ప్రతి ఒక్కరు ఆచరించుటకు సంప్రదాయాలను కాపాడటానికి సహకరించాలని ప్రముఖులు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

ఛలో విజయవాడకు ఫ్యాప్టో పిలుపు

చిత్తూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ళు పూర్తయినప్పటికీ పెండింగ్‌లో వున్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు విన్నవించినా ఫలితం దక్కని పరిస్థితుల్లో రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు విజయవాడలో శనివారం నుండి మూడు రోజుల పాటు జరిగే నిరాహారదీక్షలకు జిల్లా నుండి ఉపాధ్యా యులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఫ్యాప్టో నాయకులు పిలుపునిచ్చారు. చిత్తూరు జిల్లా ఎన్జీఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జిల్లా ఫ్యాప్టో నాయకులు ఛలో విజయవాడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో అధ్యక్షులు మణిగండన్, ఫ్యాప్టో జనరల్ సెక్రటరీ మునీర్ అహ్మద్, ఫ్యాప్టో నాయకులు చెంగల్రాయమండడి, రెడ్డప్ప నాయుడు,మదన్‌మోహన్‌రెడ్డి,చిట్టిబాబు,జగదీష్,ఎస్పీభాషా, ముక్తార్ అహ్మద్, పార్థసారథి పాల్గొన్నారు.

శ్రీతిరుపతి గంగమ్మజాతరకు ఎస్పీకి ఆహ్వానం

కుప్పం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారి జాతరకు రావాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడికి ఆలయ చైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు శుక్రవారం ఆహ్వాన పత్రిక అందించారు. ఎస్పీ కార్యాలయంలో ఆలయ చైర్మన్‌తో పాటు పలువురు సభ్యులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. మే 19,20 తేదీల్లో అమ్మవారి జాతర జరుగుతుందని తప్పక హాజరు కావాలని ఎస్పీని వారు కోరారు. కార్యక్రమంలో బోర్డు సభ్యులు జయరాంనాయుడు, వినయ్, కందస్వామి, శరవణ, నరేష్, మాజీ ఎంపిటిసి ఉమాపతి పాల్గొన్నారు.

ఐయుపి విద్యావకాశాలపై సదస్సు

కుప్పం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో అమెరికాలోని ఇండియానా యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా(ఐయుపి)లో విద్యావకాశాలపై అవగాహన సదస్సును కెఇసి వైస్‌చైర్మన్ డాక్టర్ సునీల్‌రాజ్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసదస్సుకు ఐయుపి డీన్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డాక్టర్ ప్రశాంత్ ఎన్ భరద్వాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఐయుపి 1875లో స్థాపించారన్నారు. అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీలు, మంచి విద్యా వాతావరణం కారణంగా అంతర్జాతీయ విద్యార్థులకు ఐయుపి ఒక మంచి ఎంపికగా మారిందన్నారు. ఐయుపిలో ఎంబిఎ ప్రోగ్రాం వ్యాపార నిర్వహణతో ఉన్నత స్థాయిలో రూపొందించబడిందన్నారు.ఐయుపి ప్రోగ్రాం డైరెక్టర్ దివ్యశ్రీ రవిశంకర్ మాట్లాడుతూ బిజినెస్‌మేనేజ్‌మెంట్‌పై విద్యార్థుల సందేహాలు నివృత్తి చేశారు. అడ్మిషన్ ప్రక్రియ, వీసా సపోర్ట్, స్కాలర్‌షిప్ తదితర వాటి గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు, ఆర్‌అండ్‌డి డైరెక్టర్ డాక్టర్ కోదండరామయ్య, ప్రొఫెసర్ న oదిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి...ప్రాణాలు కాపాడుకోండి

కుప్పం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ద్విచక్రవాహన దారులు వాహనాలు నడిపే సమయంలో తప్పక హెల్మెట్లు ధరించాలని ఎస్పై రామకృష్ణ సూచించారు. శుక్రవారం మల్లానూరులో ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ ధారణపై ఆయన అవగాహన కల్పించారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. అలా చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని కోరారు.

యువతకు ఉద్యోగావకాశాల కల్పనే ప్రభుత్వధ్యేయం

కుప్పం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: యువతకు ఉద్యోగావకాశాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం అని ఆర్టీసీవైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్న ం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక కడ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంఎస్‌ఎంఇ సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్, జిల్లా పరిశ్రమలశాఖ, ఎపిఐఐసి జోనల్‌శాఖ అధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు సహకారంతో వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం రెండోరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఇప్పటికే 7203కోట్లతో ఏడు పరిశ్రమలు వచ్చాయన్నారు. మును ముందు మరిన్ని పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. కుప్పం ప్రాంత యువతీ యువకులు ఇకపై ఉద్యోగాలకు వలస వెళ్లే అవసరం ఉండదన్నారు. ఇప్పటికే కుప్పంలో నెలకొల్పే పరిశ్రమల ద్వారా 30-40వేల దాకా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు డిపిఆర్ మొదలుకుని వారు స్థాపించే పరిశ్రమకు తుదిరూపు వచ్చే దాకా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా పరిశ్రమల రాయితీల బుక్‌లెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుపతి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిఇఓ విజయ్‌మాధూర్, సిటిటిడి సీనియర్ కన్సల్టెన్సీ శ్రీధర్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు,రెస్కోఛైర్మన్ ప్రతాప్, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడసవేతనాల మండలి సభ్యుడు శరవణ,కడసభ్యురాలుసుగుణమ్మ,రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

కుప్పం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: స్థానిక మండల కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు ఘనంగా పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఎఓ బాలకృష్ణ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ పరిపాలనలో గ్రామాల అభివృద్ధిలో ఎంతో కీలకం అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శాంతిపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: స్థానిక 132/33కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణ oగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రెస్కోఛైర్మన్ ప్రతాప్, ఎండి సోమశేఖర్ తెలిపారు. ఉదయం 6-9గంటల మధ్య విద్యుత్ ఉండదన్నారు. అవసరంను బట్టి మధ్యాహ్నం 12గంటల్లోపు అర్ధగంటపాటు విద్యుత్ సరఫరా శాంతిపురం, రామకుప్పం, వి.కోట మండలాల్లో ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

గుట్టూరు తాండాలో ఏనుగుల సంచారం

రామకుప్పం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: మండలంలోని గుట్టూరు తాండా అటవీ ప్రాంతంలో ఏనుగుల గు oపు మకా o వేసింది. రైతులు సాగు చేస్తున్న పంటలపై దాడులు చేసి అటవీ ప్రాంతంలోకి చేరాయి. చీకటి పడితే ఏదో ఓ ప్రాంతంలో ప్రత్యక్షమై ఏనుగుల గుంపు రైతులను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఏనుగుల దాడులతో పంటలు తీవ్రంగా నష్టపోతున్నట్లు రైతులు వాపోయారు. ప్రభుత్వ అధికారులు చొరవ చూపి ట్రెంచ్, సోలార్ కంచె మరమ్మత్తులు చేయించి ఏనుగుల దాడుల నిరోధానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

రామకుప్పం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: గ్రామాల్లో ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వెంకట మోహన్ హెచ్చరించారు. శివాజీ నగర్ ప్రాంతంలో ధైర్యస్పర్శలో భాగంగా మీ భద్రత – మా బాధ్యత కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మహిళలకు చట్టాల గురించి వివరించారు. ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం...ఇద్దరి అరెస్టు

బైరెడ్డిపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: స్థానిక పుంగనూరు రోడ్డు సమీపంలో బాబు, రఫీ అనే వ్యక్తులు గంజాయి తరలిస్తూ పట్టుబడినట్లు సిఐ పరశు రాముడు, ఎస్సై చందన ప్రియ తెలిపారు. వీరి నుంచి సుమారు300గ్రాములగంజాయినిస్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఖాదర్

బైరెడ్డిపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ బైరెడ్డిపల్లి మండల అధ్యక్షుడిగా ఖాదర్ బాషా, ఉపాధ్యక్షుడిగా రాధాకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు పిసిసి కార్యదర్శి అనిల్ ఆదేశాలు జారీ చేశారు. మండల అధ్యక్షుడు ఖాదర్ బాషా మాట్లాడుతూ స్థానిక ఎన్నికల దృష్ట్యా పార్టీని మండలంలో బలోపేతంచేసేందుకుతమవంతుకృషి చేస్తా మన్నారు. పంచాయతీ స్థాయిలో త్వరలోనే బూత్ కన్వీనర్లు, కార్యదర్శులను నియమించడం జరుగుతుం దన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

బైరెడ్డిపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలను స్థానిక మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూజలు చేశారు. ఎంపిడిఓ దేవేం ద్రన్, ఎఓ ఆనంద్‌బాబు, డిప్యూటీ ఎంపిడిఓ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకం అన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

స్వర్గీయ డికె ఆదికేశవులకు ఘననివాళులు

చిత్తూరురూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న స్వర్గీయ డికె ఆదికేశవులనాయుడు రాజకీయాల్లో, సామాజిక సేవలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పార్లమెంటుసభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్‌లు కొనియాడారు. శుక్రవారం ఆయన వర్థంతిని పురస్కరించుకొని మురకంబట్టు సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, కాజూరు బాలాజీ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే

చిత్తూరురూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: చిత్తూరు నగరం, ఎంఎస్‌ఆర్ సర్కిల్ వద్ద జీజెఎం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావుతో కలసి ప్రారంభించారు. బస్‌స్టాప్ వద్ద వేచి వుండే ప్రయాణీకుల సౌకర్యార్థం చలివేంద్రంను ఏర్పాటుచేసి తాగునీరు, మజ్జిగ అందుబాటులోకి తీసుకు రావడంపై జీజెఎం యూత్‌ను ఎంపి, ఎమ్మెల్యేలు అభినందించారు.చుడా ఛైర్‌పర్సన్ కఠా రి హేమలత, మాజీ మేయర్ అముద, రాజేష్‌కుమార్‌రెడ్డి, కోదండయాదవ్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

చిత్తూరురూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: చిత్తూరు నియోజకవర్గంకు సంబంధించి శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయం, ప్రజాదర్బార్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, పలు సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకొన్నారు. చిత్తూరు అర్బన్, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాలకు సంబంధించి సుమారు 38వినతులు అందగా, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌చౌదరి, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మెన్ త్యాగరాజన్, సురేంద్రకుమార్, గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్బానాయుడు, నగర అధ్యక్షుడు నరేష్ ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అమ్మఒడివాసులకు వస్త్రవితరణ

చిత్తూరురూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: చిత్తూరునగరం, పాంచాలిపురంలో వున్న అమ్మఒడి ఆశ్రమంలో సేదతీరుతున్న స్త్రీలకు వస్త్రవితరణ చేసినట్లు సత్యసాయి సేవాసమితి జిల్లా అధ్యక్షుడు మధుసూదనం, కన్వీనర్ ప్రభాకర్ నాయుడులు ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా స్వామివారి ఆరాధన మహోత్సవంను పురస్కరించుకొని ఉదయం ఓంకారం, సుప్రభాతం, అభిషేక కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం 10గంటలకు పాత కలెక్టరేట్ వద్ద చలివేంద్రంను ఏర్పాటుచేసి చల్లటి మజ్జిగను ప్రజలకు అందించినట్లు పేర్కొన్నారు.

రేపు జిల్లా స్థాయి అండర్-11 చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలు

చిత్తూరురూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: చిత్తూరుపట్టణం, సంతపేట బృందావన్ పాఠశాల ప్రాంగణంలో ఈనెల 26వ తేది ఆదివారం ఆల్ చిత్తూరు చెస్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 11 చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు జనవరి 1, 2015 తర్వాత జన్మించిన బాలబాలికలు అర్హులని, ఆసక్తి కలిగిన క్రీడాకారులు డబ్ల్యు.డబ్ల్యు,డబ్ల్యు.ఏపిచెస్.ఓఆర్జి ద్వారా ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అలాగే పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు చెస్‌బోర్డు, చెస్‌క్లాక్, బర్త్‌సర్టిఫికేట్ తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. ఇతర వివరాలకు సెల్‌నెం. 9849313676ను సంప్రదించాలని కోరారు.

చలివేంద్రం ఏర్పాటు

చిత్తూరు హెల్త్, ఏప్రిల్ 24ప్రభాతవార్త: రెడ్ క్రాస్ రక్త కేంద్రం నందు ఆసుపత్రికి వచ్చు పేషంట్స్ కోసం తాగు నీటి చలివేంద్రం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చిత్తూరు జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం రెడ్ క్రాస్ రక్త కేంద్రం నందు ఆసుపత్రికి వచ్చు పేషంట్స్ కోసం త్రాగు నీటి చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ వి. రమేష్ బాబు తెలిపారు. వడదెబ్బ తగలకుండా ప్రజలు, పేషంట్స్ తగు జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని వైస్ ఛైర్మన్ కె. గోవర్ధన బాబీ ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పరిపాలన అధికారి గోపి, జిల్లా క్షేత్ర అధికారి చిరంజీవి, పార్వతి, సంధ్య, సుహాసిని, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

వైభవంగా హజరత్‌బాబా దర్గా ఉరుసు ఉత్సవాలు

పలమనేరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:: పలమనేరు సమీపంలోని దండపల్లె రోడ్డులో హజరత్‌బాబా దర్గా ఉరుసు ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 24న రాత్రి గంధం ఊరేగింపు, 25, 26 తేదీల్లో ఉరుసు, ఖవ్వాలీ పాటల పోటీలు ఉంటాయి. దర్గా వద్ద ఇప్పటికే వివిధ రకాల దుకాణాలు వెలిశాయి. శుక్రవారం రాత్రి 10 గంటలకు పెట్రోలు బంకు నుండి గంధం ఊరేగింపు బయలుదేరుతుంది. 25, 26 తేదీల్లో అన్నదానం రాత్రిళ్ళలో ఖవ్వాలీ పాటల పోటీలు అంతరంగవైభవంగా నిర్వహిస్తారు. హిందూ ముస్లిం భాయీ భాయీ అన్నవిధంగా అందరూ కలసి ఉరుసు ఉత్సవాలు విజయం వంతం చేయాలని దర్గా కమిటీ అధ్యక్షుడు సర్వర్, కమిటీ సభ్యులు కోరుతున్నారు.

జాతీయ పంచాయతీ రాజ్ ఉత్సవాలు

పలమనేరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: జాతీయ పంచాయతీ రాజ్ ఉత్సవాలు పలమనేరులో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఉపేంద్రన్ పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో పంచాయతీరాజ్ వ్యవస్థ వెన్నెముఖ వంటిదని స్థానిక స్వపరి పాలన ద్వారానే సమూల మార్పులు సాధ్యమని వివరించారు. పరి పాలనాధికారి ఆనందబాబు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామ కార్యాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని, పారదర్శక పాలన అందించాలని తెలిపారు. డిప్యూటీ ఎంపిడిఓ నాగార్జునరెడ్డి పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధిహామీ ఎపిఓ హరనాథ్, కార్యాలయం సిబ్బంది బాలాజీ, శశికిరణ్, సురేష్, మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ దగ్గుమళ్ళను సన్మానించిన ఎమ్మెల్యే

చిత్తూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులుగా ఎంపికైన ఎంపీ గురజాల జగన్మోహన్‌నాయుడును శుక్రవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు సన్మానించారు. ఎంపీ కార్యాలయంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే గురజాల తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులుగా ఎంపికైన ఎంపీని శాలువ, పూలమాలతో సత్కరించారు. చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్. రాజసింహులు, రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి,నాయకులునరేష్‌చౌదరి,ఈశ్వర్‌నాయుడు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ సన్మానించిన ధరణిప్రకాష్

చిత్తూరుహెల్త్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులుగా ఎంపికైన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావున చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం కార్యదర్శి కె.ధరణీ ప్రకాష్ ఘనంగా సన్మానించారు. చిత్తూరు ఎంపీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును చిత్తూరు పార్లమెంటు బిసీ తెలుగుదేశం కార్యదర్శి ధరణీప్రకాష్ బిసీ నాయకులతో కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసీ నాయకులు సూరా మురళీ, పత్తిపాటి వెంకటేశ్వర్లు, ఎస్.మణికంఠ, ఎఎస్ బాబు, జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త రహిత పంచాయితీగా జి.పాలెం

రేణిగుంట,ఏప్రిల్ 24 ప్రభాతవార్త: చెత్త రహిత పంచాయితీగా జీపాలెం ను తీర్చిద్దాలని జి పాలెం ప్రత్యేక అధికారి రవిచంద్ర పంచాయతీ వాసులకు పిలుపునిచ్చారు. రేణిగుంట మండలం జి.పాలెం పంచాయితీ కార్యాలయం నందు శుక్రవారం ప్రత్యేక అధికారి (ఎంపీడీవో) రవిచంద్ర అధ్యక్షుడిగా, కార్యదర్శి సుబ్బారెడ్డి నిర్వహణలో గ్రామసభ జరిగింది. గ్రామసభలో అనేక విషయాలపై చర్చ జరిగింది. పలువురు గ్రామస్తులు తమ సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఐవిఆర్‌యస్ కాల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీరాజ్ 1 యాప్ నందు పంచాయతీకి సంబంధించిన అన్ని విషయాలను నిక్షిప్తం చేస్తామన్నారు.

మే నెల 3న నీట్ రాత పరీక్ష

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: మే నెల 03 న జరగనున్న నీట్ (యూజీ) 2026 వ్రాత పూర్వక నిర్వహణ పరీక్షల నిర్వహణ కు పగడ్బందీగా ఏర్పాట్లు చేయడమైనదని జిల్లా రెవెన్యూ అధికారి తెలియజేసారు. జిల్లాలో మొత్తము 9 పరీక్ష కేంద్రాలలో 4542 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. నీట్ (యూజీ),2026 వ్రాత పూర్వక పరీక్షల నిర్వహణకు సంబంధించిన లైజన్ అధికారులు, జిల్లా నోడల్ అధికారి , సిటీ కోఆర్డినేటర్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నం.1, తిరుపతి, సెంటర్ సూపర్వైజర్లు, సంబందిత ఆదికారులతో శుక్రవారం మద్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సమీక్ష సమావేశము నిర్వహించారు. పరీక్షలు మధ్యాహ్నా 2.00 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలన్నారు.

సత్య సాయి సేవా సమితి అల్పాహార వితరణ

చంద్రగిరి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: సత్యసాయి ఆరాధన పర్వదినాన్ని పురస్కరించుకుని చంద్రగిరికి చెందిన శ్రీసత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యం లో శుక్రవారం అన్నా క్యాంటీన్‌లో 500 మంది పేద లకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్‌భాషా హాజరై పేదలకు వడ్డించారు. సత్యసాయి సమితి సభ్యుడు కొంగర సునీల్ మాట్లాడుతూ బాబా చూపిన సేవా మార్గంలో పయనించడమే ఆయనకు నిజమైన నివాళి కాగలదని అన్నారు. పేదల ఆకలి తీర్చడం సంతృప్తినిచ్చినట్లు తెలిపారు.టిడిపి పనపాకం క్లస్టర్ ఇన్‌చార్జ్ మేడసాని కుమార్, వెంకటరమణ, జింక తిరుమల, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల కోసం కొత్త బోర్డింగ్ పాయింట్లు

తిరుపతి రవాణ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఏపీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఏప్రిల్ 12న నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమంలో ప్రయాణికుల నుంచి వచ్చిన అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.తిరుపతి–నెల్లూరు మార్గంలో నడుస్తున్న ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు కొత్త బోర్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు. తిరుపతి నుంచి బయలుదేరే బస్సులకు బ్లిస్ సర్కిల్, ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి వద్ద ఎక్కే సౌకర్యం కల్పించగా, నెల్లూరు నుంచి తిరుపతి వచ్చే బస్సులకు విక్రమ సింహపురి యూనివర్సిటీ వద్ద బోర్డింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ మార్పులతో ప్రయాణికులు తమకు దగ్గరలోని ప్రదేశాల్లోనే బస్సులో ఎక్కే అవకాశం లభించడంతో సమయం, శ్రమ ఆదా అవుతుందని అధికారులు తెలిపారు.

విశ్వంహై స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

తిరుపతి విద్య,ఏప్రిల్ 24 ప్రభాతవార్త:తిరుపతి నగరంలోని జీవకోనలో ఉన్న విశ్వం హై స్కూల్‌లో శుక్రవారం (ఏప్రిల్ 24) ఇంటర్నేషనల్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విశ్వం విద్యా సంస్థల డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి ఆధ్వర్యంలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న 100 మందికి పైగా విద్యార్థులకు 14 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించారు.మేక్ మై బేబీ జీనియస్ సంస్థ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ శిక్షణలో చిన్నారులు తమ వయస్సుకు మించిన స్థాయిలో 10వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకాన్ని సులభంగా చదివి ప్రతిభ చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన్నూరు సుగుణమ్మ, ఎం.వి. నేతాజీ సుబ్బా రెడ్డి, డా. సుభాషిణి, డా. ఎస్.భాస్కర రాజు తదితరులు హాజరై విద్యార్థులను అభినంది ంచారు. ఈ సందర్భంగా వారు విశ్వం విద్యా సంస్థలు చిన్నారుల్లో ప్రతిభను వెలికితీ యడంలో చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో అప్పుస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల చైర్మన్ డా. ఎన్. విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే విద్యా ర్థుల ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేయడం తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి వినూత్నకొనసాగిస్తామనితెలిపారు.కార్యక్రమంలోఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నారాయణ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

తిరుపతి విద్య,ఏప్రిల్ 24 ప్రభాతవార్త: స్థానిక మంగళంలో ఉన్న నారాయణ విద్యాసంస్థల పాఠశాల మొదటి వార్షికోత్సవ వేడుకలు స్థానిక మహతి ఆడిటోరియంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విమానాశ్రయ డైరెక్టర్ డి.భూమినాధన్ హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. విద్యార్థులు క్రమశిక్షణ, కష్టపడి చదవడం, సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ వేడుకల్లో చిన్నారులు నృత్యాలు, సంగీత కార్యక్రమాలు, నాటికలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.విద్యార్థుల ప్రతిభను చూసి అతిథులు ప్రశంసలు కురిపిస్తూ వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. డి.జి.యం కొండల రావు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏ.జి.యం శ్రీనివాసులు, ఆర్.ఐ వసంత్ కుమార్, కాలేజ్ కోర్ డీన్ ఎ.యస్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ అంసవేణి, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.సాంస్కృతిక ఉత్సాహం, విద్యార్థుల ప్రతిభతో నిండిన ఈ మొదటి వార్షికోత్సవం విజయవంతంగా ముగిసింది.

ఆరోపణల్లపై విచారణ కోరిన టీఎన్ఎస్ఎఫ్

తిరుపతి విద్య,ఏప్రిల్ 24 ప్రభాతవార్త: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్. అప్పారావు పై వస్తున్న ఆరోపణలు అసత్యమైనవి, కుట్రపూరితమైనవని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ అంశంపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ చేపట్టాలని వారు ఉపకులపతికి విజ్ఞప్తి చేశారు. కొంత మంది వ్యక్తులు వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తూ యూజీసీతో పాటు ఇతర సంస్థలకు ఫిర్యాదులు పంపుతున్నారని తెలిపారు. ఈ చర్యల వెనుక వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం పాత్ర ఉందని ఆరోపించారు. ప్రస్తుతం నిజాయితీతో పనిచేస్తున్న అధికారులను లక్ష్యంగా చేసుకుని ఆర్‌టీఐ దరఖాస్తులు, తప్పుడు ఫిర్యాదులు, అసత్య ప్రచారాల ద్వారా పరిపాలనను దెబ్బతీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. టీఎన్ఎస్ఎఫ్ నాయకులు బి. వెంకటేష్ నాయుడు, రాఘవేంద్ర, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

అవాస్తవ వార్తలపై కఠిన చర్యలు

తిరుపతి విద్య ఏప్రిల్ 24 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య సి.హెచ్. అప్పారావుపై కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు పూర్తిగా అసత్యమని విశ్వవిద్యాలయం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు స్పష్టం చేశారు.రెక్టర్‌పై వచ్చినవి కేవలం ఆరోపణలేనని, యూజీసీ సూచనల మేరకు సాధారణ ఫిర్యాదుల విచారణ కోసం మాత్రమే కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే, లేఖలోని సాంకేతిక పదాలను వక్రీకరించి లైంగిక వేధింపుల కేసుగా ప్రచారం చేయడం దురుద్దేశ పూరితమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ అధికారుల నుండి ఎలాంటి వివరాలు తీసుకోకుండా అసంబద్ధ వార్తలు ప్రచురించడం తీవ్రంగా పరిగణిస్తున్నామని హెచ్చరించారు. గోప్య లేఖలను అనుమతి లేకుండా బయటకు పంపిన సిబ్బందిపై చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.నిరాధార వార్తలు ప్రచురించిన పత్రికలపై న్యాయస్థానంలో పరువునష్టం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ ప్రతిష్టను దెబ్బతీసే చర్యలను ఏ మాత్రం సహించబోమని కఠినంగా హెచ్చరించారు.

ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం

తిరుపతిరూరల్, ఏప్రిల్24 ప్రభాతవార్త: తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలందిం చడంలో ఈ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తోందని ఎంపిడిఓ మస్తాన్ వల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తిరుపతిరూరల్ మండ లాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో చేపడుతన్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్యం, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతుల కల్పనపై ఎంపిడిఓ వివరించారు. మండలలోని అన్ని గ్రామాల అభివృద్ధికి అధికారులు

మరమ్మతు చేసిన హాస్టళ్ళకు బిల్లులు చెల్లించండి

–సంక్షేమశాఖ డీడీ హరీష్‌ని కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం

కేవీబీ పురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: నియోజకవర్గంలో పలు సంక్షేమ హాస్టళ్లు, మరమ్మతు చేపట్టామని, వాటికి బిల్లులు వెంటనే చెల్లించాలని సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ హరీష్‌ని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సంక్షేమశాఖ ఛాంబర్‌కు చేరుకుని డిప్యూటీ డైరెక్టర్ హరీష్‌ని కలసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దీంతో పాటు సంక్షేమ హాస్టళ్ళలో ఖాళీగా ఉన్న కుక్, స్వీపర్ మొత్తం 12 పోస్టులకు దరఖాస్తు చేశామన్నారు. ఈ పోస్టులను కూడా త్వరగా భర్తీ చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలని డీడీని కోరామన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన సంబంధిత ఫైల్ కలెక్టర్ వద్ద ఉందని, త్వరగా భర్తీ చేస్తామని, అలాగే మరమ్మతు పనులు బిల్లులు చెల్లింపుకు కూడా వేగవంతం చేస్తామని డీడీ తెలిపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

అనుమానాస్పద మృతి

–కేసు మళ్లీ వెలుగులోకి –తండ్రి ఫిర్యాదుతో కిషోర్‌కి రీ పోస్టుమార్టం

కేవీబీ పురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: మండలంలోని కళత్తూరు దళితవాడలో గత సంవత్సరం ఆగస్టు 11న అనుమానాస్పదంగా మృతి చెందిన కిషోర్ కేసు మళ్లీ వెలుగులోకి వచ్చింది. యువకుడి తండ్రి వెట్టి మోహన్ ఫిర్యాదు మేరకు తహసీల్దార్ తనూజ ఆధ్వర్యంలో రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఓబయ్య మాట్లాడుతూ సుమారు 9 నెలల క్రితం జరిగిన ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తండ్రి ఫిర్యాదు చేయడంతో శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రికి చెందిన వైద్యులు శివశంకర్, శ్రీనివాసులు మృతదేహానికి మళ్లీ పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు. ఫొరెన్సిక్ నివేదిక అందిన తరువాత కేసు నమోదు చేసి దర్యాప్తును కొనసాగిస్తామని పేర్కొన్నారు.

పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో అడ్మిషన్స్

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో అడ్మిషన్స్ కోసం పాలీసెట్ పరీక్ష 25వ తేదీ రాష్ట్ర సాంకేతిక శాఖ నిర్వహించనున్నారు. శుక్రవారం ఈ మేరకు పాలీసెట్ కో–ఆర్డినేటర్, సెంటర్ కో–ఆర్డినేటర్ ఎస్.వి. కుమార్ మాట్లాడుతూ పుత్తూరు నుంచి నారాయణవనం వెళ్లే దారిలో సిద్ధార్థ పాలిటెక్నిక్, సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో, నగరిలో మండపం సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాలీసెట్ జరుగుతుందన్నారు. మొత్తం 475 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకే ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, 10 గంటల లోపు అనుమతి ఇస్తారని వివరించారు. 11 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుందని ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించరని స్పష్టం చేశారు. పిళ్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో హెల్ప్‌లైన్ సెంటర్ ఫోన్ నెం.9347007056ను సంప్రదించాలన్నారు.

53 మంది ఉద్యోగాలకు ఎంపిక

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: పుత్తూరు మున్సిపాలిటీ, గోవిందపాళెంలోని శ్రీ విద్యా డిగ్రీ, ఎంబీఏ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 140 మంది పాల్గొనగా వివిధ దశలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 53 మంది అభ్యర్థులు నియామకం చెందినట్లు కళాశాల చైర్మన్ జి.ఉమామహేశ్వర్ తెలియజేశారు. ఈ జాబ్ డ్రైవ్‌లో ఎన్నికైన అభ్యర్థులకు హెచ్‌ఆర్ మేనేజర్లు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీధర్ నియామక పత్రాలను అందజేశారు. ఈ శ్రీవిద్య డిగ్రీకళాశాలప్రిన్సిపాల్‌మాణిక్యం, ఎంబీఏ, ఎంసీఏ కళాశాల ప్రిన్సిపాల్ గోపి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

పులిచెర్ల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: పులిచెర్ల మండలం పోశంవారిపల్లి పంచాయ తీలో నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి హాజరై జయచంద్రరెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వడదెబ్బ నుండి రక్షణ పొందండి

రేణిగుంట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: వడదెబ్బ తగిలితే ప్రాణాలు పోల్పోక తప్పదనీ వడదెబ్బ నుండి రక్షణ పొందాల్సిన అవసరం ఉందని ప్రజలకు రేణిగుంట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర హెల్త్ సూపర్వైజర్ కామరాజు పిలుపునిచ్చారు. రేణిగుంట ప్రాథమిక వైద్య ఆరోగ్య అధికారి చక్రపాణి ఆదేశాలతో రేణిగుంట తహసిల్దార్ శ్యాం ప్రసాద్ సూచనల మేరకు మండలంలోని గాజులమండ్యం పంచాయతీలో పంచాయితీ రాజ్ దినోత్సవం లో భాగంగా శుక్రవారం ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కామరాజు ప్రజలను కోరారు. నీరు మజ్జిగ, ఎక్కువ నీరు తాగాలని సూచించారు. తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, వాంతులు రావడం, చమట పట్టకపోవడం, చర్మం ఎండిపోవడం వడ దెబ్బ లక్షణాలుగా భావించి వెంటనే దగ్గర్లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. లేనిపక్షంలో వడదెప్పకు గురైన వారిని నీడకు తీసుకెళ్లి తడి గుడ్డతో ఒళ్లంతా తుడవాలన్నారు.ఆపై డాక్టర్ ను సంప్రదించాలని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి!

రేణిగుంట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: రేణిగుంట మండలం గుత్తివారిపల్లె వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టిసి డ్రైవర్ లక్ష్మీపతి(54) అక్కడికక్కడే మృతి చెందాడు. అందిన సమాచార మేరకు వివరాలు ఇలా రేణిగుంట మండలం గుత్తివారిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీపతి తిరుమల డిపోలో ఆర్టీసీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం ఉదయం గుత్తివారిపల్లి నుండి తిరుమల బయలుదేరడానికి గుత్తి వారిపల్లె క్రాస్ వద్ద తిరుపతి వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సును ఆపాడు. ఆగిన బస్సును వెనుక వైపు నుండి ఒక లారీ వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు కొంచెం ముందుకు జరగడంతో లారీ చక్రాల కింద అతను పడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అర్బన్ సిఐ జయచంద్ర తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకొని రోడ్డుపై అడ్డంగా ఉన్న వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. మృతదేహాన్ని స్వాధీన పరుచుకొని శవ పరీక్ష నిమిత్తం తిరుపతికి రుయా ఆసుపత్రికి పంపారు.

తిరుపతి డివిజన్

నగరంలో ఆరోగ్యాధికారి విస్తృత తనిఖీలు

తిరుపతి,ఏప్రిల్ 24ప్రభాతవార్త: నగరంలోని వివిధ హోటల్స్, ఫుడ్ సెంటర్లపై నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ యువ అన్వేష్ నేతృత్వంలో శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల పంపిణీలో తగిన నాణ్యత లేదనే పిర్యాదులపై శుక్రవారం పలు హోటల్స్ పై హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఫుడ్ అండ్ సేఫ్టీ కంట్రోల్ బోర్డ్ అధికారి మద్దిలేటి సిబ్బందితో కలసి తనిఖీ నిర్వహించారు. హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ నగరంలోని హోటల్స్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు విక్రయించినట్లు పిర్యాదులు అందడంతో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజలు ఇలాంటి ఆహార పదార్థాలు స్వీకరించడం వలన రోగాల పాలు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ తనికీల్లో ఫుడ్ అండ్ సేఫ్టీ కంట్రోల్ బోర్డ్ మెంబెర్స్, నగరపాలక సంస్థ సిబ్బంది ఉన్నారు.

తాళ్లపాక పెద్ద గంగమ్మ తల్లి....జాతర పోస్టర్ ఆవిష్కరణ

తిరుపతి,ఏప్రిల్ 24ప్రభాతవార్త: తిరుపతిలో మరో గ్రామదేవత తాళ్ళపాక పెద్ద గంగమ్మ తల్లి ఆలయంలో వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర వేడుకలు జరగనున్నాయి.ఆలయంలో వివిధ వేషధారణలతో జరుగుతుంది. మే 12 గంగ జాతర పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి తాళ్లపాక పెద్ద గంగమ్మ తల్లిని దర్శించుకుని అమ్మవారి అనుగ్రహం పొందాలని ఎమ్మెల్యే శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాక పెద్ద గంగమ్మ దేవస్థానం చైర్మన్ సోము వేదవతి రాయల్,సభ్యులు వంశీ, అశోక్, బుజ్జిబాబు కోమల, వాణిశ్రీ, సతీష్ కూటమి నాయకులు మబ్బు దేవనహర్‌రెడ్డి,పులిగోరు మురళీకృష్ణారెడ్డి,సామంచి శ్రీనివాస్, గుండాల గోపీనాథ్‌రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు,శ్రీధర్ శెట్టి,మునస్వామి, జగదీష్ గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 27 నుంచి శ్రీసిటీలో సమ్మర్ క్యాంపు

సత్యవేడు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ఈ నెల 27 నుంచి శ్రీసిటీలో 8,9,10వ తరగతుల పరీక్షలుపూర్తయిన విద్యార్థుల కొరకు సమ్మర్ క్యాంపు నిర్వహించనున్నారు. విద్యార్థుల్లో పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక కోర్సులతో దీనిని రూపొందించారు. ఏప్రిల్ 27 నుంచి మే 29 వరకు సోమవారం నుంచి శుక్రవారం వరకు అన్ని పనిదినాల్లో సమ్మర్ క్యాంపు నిర్వహించబడుతుందన్నారు. శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్య, నైపుణ్య, శారీరక శిక్షణ కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విద్యా, నైపుణ్య శిక్షణలో కంప్యూటర్ కోర్సు, ఇంగ్లీష్ గ్రామర్, రాత నైపుణ్యాలు, గణిత సూత్రాలు, పోటీ పరీక్షల మెళకువలు, జనరల్ నాలెడ్జ్, ప్రపంచ వార్తలు తదితర అంశాలను పొందుపరచ్చారు. క్యాంపులో చేరదలచిన వారు 9398733608 సంప్రదించాలని తెలిపారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే జరుగుతుందన్నారు.

ప్రజలే లేని గ్రామసభ... జాతీయ పంచాయతీరాజ్ దినం

నాగలాపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: నాగలాపురం పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 11.30 గంటలకు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంసందర్భంగా నిర్వహించిన గ్రామసభలో, పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన కల్పించి గ్రామాభివృద్ధిలో భాగస్వా మ్యం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ గ్రామసభ నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యంతో తూతూ మంత్రంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రమణమూర్తి ఈ కార్యక్రమానికి తిరుపతి డీఎల్‌పీవో సుస్మిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి స్థానిక ప్రజలకు, ప్రజాప్రతినిధులకు సమాచారం లేకపోవడంతో ఏఎన్ఎం, సచివాలయ సిబ్బందితో కార్యక్రమాన్ని కేవలం పది నిమిషాల్లో ముగించారు. డీఎల్‌పీవో సుస్మిత వస్తున్నారన్న సమాచారం మేరకు సమస్యలు విన్నవించేందుకు వచ్చిన బీజేపీ నేతలునిరుత్సాహంతో వెనుదిరిగారు. కాగా మీడియాకు సైతం ఈ కార్యక్రమంపై సమాచారం లేకపోవడంతో మీడియా ప్రతినిధులు హాజరు కాలేకపోయారు. పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహణలో అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, డీఎల్‌పీవో సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు హాజరయ్యారు.

పల్లె నిద్ర కార్యక్రమంలో ఎస్ఐ

నాగలాపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: నాగలాపురం మండలంలోని బీరకుప్పం హరిజనవాడలో గురువారం రాత్రి 10 గంటలకు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సునీల్ స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, మహిళలపై జరిగే నేరాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవల వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్టు మోసాలపై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొని తమ సమస్యలను తెలియజేసి పోలీసులకు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో నాగలాపురం ఏఎస్ఐ షణ్ముగం, ప్రజలు పాల్గొన్నారు.

పుట్టింది మారు గ్రామంలో సాధించింది గోల్డ్ మెడల్

పట్టుదలతో చదివితే ఏదైనా సాధ్యమే:

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ఆమె పుట్టింది ఓ మారుమూల గ్రామం. చదువుపై మక్కువతో శుక్రవారం ఆమె సిమ్స్‌లో గోల్డ్ మెడల్ తీసుకుంటే ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధుల్లేదు. వివరాలు పరిశీలిస్తే శ్రీకాళహస్తికి సుమారు 30కిలోమీటర్ల దూరంలోని మారు మూల గ్రామం కెవిబిపురం. ఈ గ్రామంలో ఓ సామాన్య కుటుంబంలో చందు జన్మించింది. ఆమె తండ్రి సుధాకర్ ఎంఏ బియిడి చదివి ప్రభుత్వ కొలువులు దక్కక శ్రీకాళహస్తిలోని ఓ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు. తన చిన్నారి శ్రద్ధను గుర్తించిన తండ్రి ఆమె శ్రద్ధకు సంబంధించిన సబ్జెక్టుపైనే చదువుకోవాలని వదలి పెట్టారు.చదువు ఏదైతేనేమి తమ శ్రద్ధతో రాణించవచ్చునని చందు నిరూపించింది.

29న బండారుపల్లి జాతర...

ఏర్పేడు,ఏప్రిల్ 24 ప్రభాతవార్త: మండలంలోని మేజర్ పంచాయతీ బండారుపల్లి గ్రామ జాతర ఈ నెల 29న నిర్వహించుటకు గ్రామ కమిటి నిర్ణయించింది ఈ ఏడాది జాతరను భారీ ఎత్తున నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ మేరకు శుక్రవారం జరిగిన సమావేశంలో గంగమ్మ జాతరను ఎలా నిర్వహించాలనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామంలో జాతర నిర్వహించి ఐదేళ్లు అయ్యింది. దాంతో ఈ సారి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ప్రత్యేక కమిటి ఏర్పడి నిర్వహిస్తున్నారు. ఈనెల 29 జరుగు గ్రామ జాతర ఖర్చులను జాతర కమిటీ సభ్యులు గ్రామ పెద్దలకు విరాళంగా రెండు లక్షల పదహారు రూపాయలను ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి అందజేసినట్లు శుక్రవారం పత్రికల వారికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవత కార్యక్రమం అందరం కలిసికట్టుగా నిర్వహిస్తామన్నారు. గ్రామ దేవత కార్యక్రమాల్లో రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తామన్నారు. జాతరతో గ్రామానికి ప్రజలకు పాడిపంటలు బాగా పండాలని పూజలు నిర్వహిస్తామన్నారు. ప్రజా శ్రేయస్సు కలగాలని కోరుకుంటున్నామన్నారు. గ్రామ కార్యాలకు సంబంధించి నా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని గ్రామ జాతర కమిటీ సభ్యులకు పెద్దలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు మాజీ సర్పంచ్ ఆర్.శివ శంకర్ రెడ్డి జాతర కమిటీ సభ్యులు ఎం. సుబ్రహ్మణ్యం యాదవ్,రామిరెడ్డి, బత్తిరెడ్డి, చెంచు రెడ్డి, సురేంద్ర, శంకర్ రెడ్డి,రవిచంద్ర, మురళి, వెంకటేష్,మునిరెడ్డి,వెంకటేష్ శెట్టి,వివేక్, మునికృష్ణ,దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాల ఔన్నత్యాన్ని పెంచిన లోకేష్



శ్రీకాళహస్తి ఏప్రిల్ 24,ప్రభాతవార్త: జగన్‌రెడ్డి యొక్క ఆశ్రిత పక్షపాతంతో, రాజకీయ పైరవీలతో, అర్హత లేని వారి నియామకాలతో దిగజారి పోయిన విద్యాలయాల ఔన్నత్యాన్ని పెంచడంలో మంత్రి లోకేష్ బాబు నిబద్ధతను చూపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు మరియు శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ కొనియాడారు వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో జగన్ రెడ్డి యొక్క ఆశ్రిత పక్షపాతం కారణంగా అర్హత లేకపోయినా తన రాజకీయ మద్దతుదారులకు, ఒక కులం వాళ్లకు విశ్వవిద్యాలయాలలో ఉప కులపతి, రిజిస్ట్రార్ వంటి కీలక పదవులు కట్టబెట్టారని, మెరిట్ అనే అంశం ఆధారంగా నియామకాలు చేయడాన్ని మరచిపోయారని ఆరోపించారు. సియం చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో లోకేష్ విద్యా మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రముఖ విద్యావేత్తలను వైస్ ఛాన్సలర్లుగా, డైరెక్టర్లుగా నియమించి విద్యాలయాల గౌరవాన్ని పెంచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు రాష్ట్ర కార్యదర్శి యం.సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండలం, తెలుగు యువత అధ్యక్షుడు బీమాల చందు, శ్రీకాళహస్తి పురపాలక సంఘం, మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, తిరుపతి పార్లమెంటు నాయకులు ఆనంద్ రెడ్డి, గాజుల భగత్, సులేమాన్, గంగనపల్లి రమేష్, సయ్యద్ ఆదిల్, కృష్ణయ్య, సలార్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank Together we can

తిరుపతి రేణిగుంట రోడ్డు శాఖ, తిరుపతి, తిరుపతి జిల్లా

రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు తేది: 21.04.2026

శ్రీ ఎస్.మౌనీశ్వర్ (రుణగ్రహీత) తండ్రి ఎస్.చక్రపాణి నాయుడు, 13–41, జెట్టిగుండ్లపల్లి, ఉగ్రాణంపల్లి, సామిరెడ్డిపల్లి, పెనుమూరు, చిత్తూరు జిల్లా– 517126

అయ్యా/ అమ్మా !

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం,2002 సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మా కెనరాబ్యాంక్, తిరుపతి రేణిగుంట రోడ్డు శాఖ నుండి మీరు శ్రీ ఎస్.మౌనీశ్వర్ గారు కాలానుగుణంగా పొందిన లోన్స్/ రుణసౌకర్యాల వివరములు

రుణ స్వభావం	మంజూరు చేసిన రుణం మొత్తం	ఖాతా నెంబరు	21.04.2026 తేది నాటికి బకాయి మొత్తం	వడ్డీ రేటు(2% పీనల్ వడ్డీతో సహా.
Housing Loan	Rs.15,00,000	5924619000010	Rs.22,67,163.33	10.85
Housing Loan	Rs.1,00,000	5924629000005	Rs. 1,85,341.16	12.60

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత దాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసు షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో విఫలమైనందున బ్యాంకు సదరు ఋణాన్ని **తేది:27.02.2021** నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏగా) వర్గీకరించినది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.24,52,504.49 పై (ఇరవైనాలుగు లక్షల యాభై రెండు వేల ఐదు వందల నాలుగు రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే)**లను + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసును జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేవి హక్కులను మేము వినియోగించుకుంటాము. అంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించ కుండా మీరు నిరోధింప బడుచున్నారు. సదరు చట్టం మరియు / లేదా అమలులో వున్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కులకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించు కోవడానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరని సూచించడమైనది. మా శాఖ రికార్డులలో అందుబాటులో వున్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగినది.

షెడ్యూలు: తనఖాలో వున్న ఆస్తి యొక్క వివరములు దిగువ తెలుపబడినవి. చిత్తూరు జిల్లా, చిత్తూరు రూరల్ సబ్‌జిల్లా, పెనుమూరు మండలం, సామిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ సామిరెడ్డిపల్లి గ్రామలెక్కదాఖలా

ఐటంనె.1:– సర్వేనెం.191/39బిలోని ఖాళీ స్థలానికి కొలతలు:తూర్పు–పడమర: 28అ. (8.540మీ), ఉత్తరం–దక్షిణం: 57అ. (17.385మీ.)వెరశి 1596 చ.అ. లేదా 177.33 చ.గ. హద్దులు: ఉత్తరం: జోగీశ్వర్ ఎస్.చక్రపాణి వద్దనున్న భూమి, దక్షిణం: ఎస్.నిర్మలమ్మ ఇల్లు, తూర్పు: 20అ. వెడల్పు గల రోడ్డు, పడమర:ఐటంనెం.2

ఐటంనె.2:– సర్వేనెం.191/37బిలోని ఖాళీ స్థలానికి కొలతలు:తూర్పు–పడమర: 46అ. (14.030మీ), ఉత్తరం–దక్షిణం: 57అ. (17.385మీ.)వెరశి 2622 చ.అ. లేదా 291.33 చ.గ. హద్దులు: ఉత్తరం: సి.జయదేవనాయుడు వద్దనున్న భూమి, దక్షిణం: ఎస్.నిర్మలమ్మ ఇల్లు, తూర్పు: ఐటం నెం.1, పడమర: వై.అరుణ భూమి, టైటిల్ హోల్డరు పేరుం ఎస్.మౌనీశ్వర్

స్థలం : తిరుపతి సం॥ అధీకృత అధికారి,
తేది: : 21.04.2026 కెనరా బ్యాంక్

పల్లెసీమల ప్రగతే పంచాయతీ రాజ్ లక్ష్యం

పెళ్లకూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని శుక్రవారం చిల్లకూరు గ్రామ పంచాయతీ నందు గల సచివాలయంలో అధికారులు గ్రామస్తులతో కలిసి మండల తహసిల్దార్ సిహెచ్ హరికృష్ణ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే సాధ్యపడు తుందని అన్నారు. పంచాయితీ రాజ్ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం అట్టడుగు స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, అధికార వికేంద్రీకరణ పల్లెసీమల్లో క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన, మొదలైన వాటి ద్వారా గ్రామాలను ప్రగతి పథంలో నడిపించడం ద్వారా దేశాభివృద్ధిని సాధించడం సాధ్యపడుతుందన్నారు.

బస్సు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి!

పెళ్లకూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: నాయుడుపేట–పూతలపట్టు 71వ జాతీయ రహదారి ప్రక్కన తాల్వాయిపాడు వద్ద గల సర్వీస్ రోడ్డుపై బెంగళూరు నుండి నెల్లూరు వైపు వెళుతున్న జబ్బర్ ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు ఆగి ఉన్న లారీను ఢీకొన్న ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఒక గుర్తు తెలియని వ్యక్తి మరణించగా పలువురు ప్రయాణికులు గాయాల పాలయ్యారు. శుక్రవారం తెల్లవారు జామున జరిగిన ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు, పెళ్లకూరు ఎస్ఐ ఆదిలక్ష్మి సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను నాయుడుపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బెంగళూరు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న జబ్బర్ ట్రావెల్స్ చెందిన ప్రైవేట్ బస్సులో శ్రీకాళహస్తి వద్ద ఎక్కి గూడూరు సంత వద్ద దిగుతానని చెప్పిన గుర్తు తెలియని వ్యక్తి మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మరణించిన వ్యక్తి యొక్క వయస్సు సుమారు 55 నుండి 65 సంవత్సరాలు మధ్య ఉండవచ్చని అంచనా. మృతుడు నీలం పచ్చ రంగు షర్టు, ఆకుపచ్చ రంగు లుంగీ ధరించి ఉన్నారు. మరణించిన ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే లేదా అతని గురించి ఏమైనా సమాచారం తెలిసినా పెళ్లకూరు పోలీస్ స్టేషన్ నందు ఫోన్ నెం: 9440796358 సమాచారం అందించగలరు.

పెళ్లకూరులో ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం

పెళ్లకూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని నాయుడుపేట సబ్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు ఎం. నాగార్జునసాగర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జునసాగర్ మండలంలోని వడ్డీ పాలెం గ్రామ రైతులు సాగుచేసిన ఏటీఎం మోడల్ పై, పీఎండీఎస్ కిడ్స్ పై ద్రవ జీవామృతం తయారీ విధానం పై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారిని విజయభారతి మాట్లాడుతూ ప్రతి రైతు తమకున్న పొలంలో కొంచెం భాగంలో నైనా ప్రకృతి వ్యవసాయాన్ని చేసి ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అధికారులు జైతుంబి, ఏపీసీఎన్ఎఫ్ స్టాఫ్, ఆర్ఎస్కె స్టాఫ్ పాల్గొన్నారు.

మండల కార్యాలయంలో చలివేంద్రం

పెళ్లకూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: మండల రెవెన్యూ కార్యాలయం నందు తహసిల్దార్ సిహెచ్ హరికృష్ణ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రోజురోజుకు పెరిగిపోతున్న ఎండల నుండి వేసవి తాపాన్ని తట్టుకోవడం కోసం వివిధ పనులపై కార్యాలయం కార్యాలయాల దగ్గరకు వస్తున్న ప్రజల దాహార్తిని చల్లటి నీరు అందించడం ద్వారా కొంచమైన ఉపశమనం కలుగుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆరాధన ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో జరుగుతున్న ఆరాధన ఉత్సవాలకు హాజరు కావాలని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, పార్థసారథి దంపతులను కార్యక్రమ నిర్వాహకులు చిట్టేటి పెరుమాలు ఆహ్వానం పలికారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లిమూడు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలకు విచ్చేసి స్వామివారి కృపాకటాక్షాల కుపాత్రులు కావాలని కోరారు.

మున్సిపాలిటీకి వాటర్ కూలర్ బహూకరణ

సూళ్లూరుపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: మున్సిపల్ కార్యాలయానికి ప్రముఖ పారిశ్రామి కవేత్త కొండేపాటి గంగాప్రసాద్ దాతృత్వంతో సమకూర్చిన వాటర్ కూలర్ నుశుక్రవారం ప్రారంభించారు. సూళ్లూరుపేట పురపాలక సంఘ కార్యాలయంకు వచ్చే ప్రజలకుమంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన వాటర్ కూలర్‌ను మున్సిపల్ కమిషనర్ కె. చిన్నయ్య ఆధ్వర్యంలో ఏ.యం.సి చైర్మన్ ఆకుతోట రమేష్, టీడీపీ సీనియర్ నాయకుడు తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ఏజీ కిషోర్ చేతుల మీదుగా ప్రారంభించారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వజ్ర కిరీటానికి విరాళం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: సూళ్ళూరుపేట పట్టణంలోని సాయినగర్‌లో వెలసి ఉన్న శ్రీ షిరిడి సాయినాథుని ఆలయం నందు ప్రముఖ కూరగాయల వ్యాపారి, నియోజకవర్గ బీసీ నేత చిట్టేటి పెరుమాళ్ళు భారీ విరాళాన్ని అందజేశారు. ఇటీవల శ్రీ సమర్థ సద్గురు సాయినాథునికి భక్తులు తమ విలువైన విరాళాలతో ఒక కోటి 75 లక్షల విలువైన వజ్రాలు పొదిగిన బంగారు కిరీటాన్ని కానుకగా ఇవ్వడం జరిగింది. ఈ దాతృత్వంలో భాగంగా ఆలయ ప్రధాన కార్యదర్శి మొగుళ్ళూరు బాలసుబ్రహ్మణ్యం చేతుల మీదుగా పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకుడు చిట్టేటి పెరుమాళ్ళు మరియు గోవిందమ్మ దంపతులు బంగారు కిరీటానికి తమ వంతు విరాళంగా 1,01,116 రూపాయలను గురువారం నాడు ఆలయానికి అందజేశారు.

సూళ్ళూరుపేట డివిజన్

తడ పంచాయితీలో చలివేంద్ర ప్రారంభం

తడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: పంచాయతీ నందు శుక్రవారం ఎమ్మార్వో రవికుమార్ ఎంపీడీవో శేఖర్‌నాయక్ చలివేంద్ర ప్రారంభించారు ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రజల దాహాన్ని తీర్చేందుకు తడ బస్టాండ్ నందు చలివేంద్ర ప్రారంభిస్తున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు, టిడిపి నాయకులు రవి, రమేష్ పంచాయతీ కార్యదర్శి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం రైతుకు లాభసాటి

తడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభసాటిగా మారిందని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభిస్తుందని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని సూళ్లూరుపేట వ్యవసాయ శాఖ ఏడిఏ కాంచన రైతులకు తెలియజేశారు. శుక్రవారం కాదలూరు రైతు సేవ కేంద్రం నందు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. పచ్చి రొట్టె ఎరువుగా నవధాన్యాల సాగు చేయడం వల్ల ఉపయోగాలు భూమిలో వచ్చే మార్పులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి ఖాదర్ వల్లి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తడ ఏవో కిరణ్ కుమార్, ప్రకృతి వ్యవసాయ ఇంచార్జ్ షబీనా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు

వాకాడు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: మండలంలోని పంచాయితీ గ్రామాలలో మండల ప్రత్యేక అధికారుల, అధికార పార్టీ టిడిపి నాయకులు పర్యవేక్షణలో పంచాయతీరాజ్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలం లోని గ్రామ సభల ద్వారా సచివాలయంలోని గాంధీజీ చిత్ర పటానికి పూలమాలు వేసి ఘన నివాళులు ప్రత్యేక అధికారులు, అధికార పార్టీ టిడిపి నాయకులు అర్పించారు. ఈ సందర్భంగా నెల్లిపూడి సచివాలయంలోని ప్రత్యేక అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపి ఇన్చార్జి హరీష్ నాయుడు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం ప్రజలు, భాగస్వామ్యంతో స్థానిక పాలనను పటిష్టం చేసుకోవడం, గ్రామీణ ప్రాంతాలలో అధికార వికేంద్రీకరణకు అభివృద్ధికి అత్యంత కీలకమైందని అన్నారు, గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యం కేంద్రీకరణ పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేసుకోవడమే ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారులు ఎంపీడీవో సాయిప్రసాద్, తహసిల్దార్, టిడిపి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

అడ్వాన్సు పన్ను చెల్లింపుల్లో పివిఆర్ గ్రూప్

-చెక్కును మున్సిపల్ అధికారులకు అందించిన డైరెక్టర్లు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపాలిటి ఈ ఏడాది పన్ను వసూళ్లలో కమిషనర్ భవాని ప్రసాద్ సిబ్బందిని పరుగులు తీయిస్తున్నారు. ఆర్థిక సంవత్సరం పన్ను వసూళ్ళ టార్గెట్‌ను సాధించటంలో సిబ్బంది, సచివాలయ సిబ్బందిని ముచ్చెమటలు పట్టించి సాధించిన కమిషనర్ ప్రస్తుతం అడ్వాన్సు టాక్సుల వసూళ్లలో తమదైన శైలిలో ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో ఈ నెల 30 లోపల ఎవరైతే అడ్వాన్సు పన్నులు చెల్లిస్తారో వారికి రిబేటుకూడా ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపధ్యంలో శుక్రవారం పన్ను చెల్లింపుల్లో ముందంజలో ఉండే పివిఆర్ గ్రూప్ తమ పారదర్శకతను చాటుకుంది. ఈ నేపధ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబందించి పివిఆర్ గ్రూప్‌లకు సంబంధించి రూ.10,66,000లు చెక్కును మున్సిపల్ అధికారులకు అందించారు. దీర్ఘకాలం మున్సిపాలిటిని పరిపాలించిన పవార్ కుటుంబం మున్సిపాలిటికి ఆస్తులను సంపాదించి పెట్టారు. నేటి మున్సిపల్ కార్యాలయం, సైరన్ భవనం, నేటి ఎన్‌టిఆర్ పార్కు స్థలాలు ఒక నాడు పవార్ కుటుంబం వారు కొనుగోలు చేసినవే. ఈ సందర్భంగా పవార్ కుటుంబం సభ్యులు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి మనం చెల్లించే పన్నులతోనే సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ గ్రూప్‌డైరెక్టర్లు ముకుందరావు జే.పవార్, పరమేశ్వరరావు వి.పవార్‌లు చెక్కును మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ బి.చంద్రకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బి.బాలచంద్రయ్య, బిల్‌కలెక్టర్ శరత్‌లకు అందించారు. వారితో పాటు పివిఆర్ అకౌంటెంట్ మహేశ్వరరావు పడోల్కర్ పాల్గొన్నారు. అడ్వాన్సు పన్నులు చెల్లించిన పివిఆర్‌గ్రూప్ నిర్వాహకులకు కమిషనర్ భవాని ప్రసాద్ ధన్యవాదాలు తెలుపుతూ వారిని పట్టణ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపాలిటి ప్రగతికి సహకరించాలని కోరారు.

వైద్యరంగంలో గేమ్‌ఛేంజర్ డిజిటల్ నెర్వ్ సెంటర్

- డిజిటల్ రూపంలో రోగుల వ్యక్తిగత వివరాలు
- సంజీవని ప్రాజెక్టుకు ఉత్తమ ఫలితాలు
- కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: వైద్య ఆరోగ్య శాఖలో డిజిటల్ నెర్వ్ సెంటర్ గేమ్ ఛేంజర్‌గా ప్రసిద్ధికెక్కనుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా సంజీవని అమలుపై 9 జిల్లాల వైద్య సిబ్బందికి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ రోగుల వైద్య రికార్డులను ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను కుప్పంలో ఏర్పాటు చేసి మంచి ఫలితాలు సాధించడంజరిగిందన్నారు. గత ఏడాది కుప్పంలో సిఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను కుప్పం ఏరియా ఆసుపత్రిలో ఆవిష్కరించడం జరిగిందన్నారు. సంజీవని పైలెట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించి మంచి ఫలితాలు సాధిస్తున్నదన్నారు. ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా రోగుల వైద్య రికార్డులను ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించడం జరిగిందన్నారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ వుండేలా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు అందిస్తున్నదన్నారు. అలాగే హెల్త్ సిస్టంలో అందరు కలిసి పనిచేస్తే కచ్చితమైన డిజిటల్ డేటా ఎంట్రీ విత్ ఆబ ఐడితో భవిష్యత్ పునఃపరిశీలనకు తోడ్పడుతుందన్నారు. అలాగే సంజీవని టాటా డిఐఎన్‌సి టోల్‌ఫ్రీ నెంబర్ 155337ను సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ శ్రీనివాసులు, టాటా కన్సెల్ట్ ట్రైనర్ తుపాన్ దాస్, అన్నమయ్య, తిరుపతి, కడప, శ్రీసత్యసాయి అనంతపురం, నంద్యాల, కర్నూలు, మార్కాపురం, నెల్లూరు జిల్లాలకు చెందిన డిఎంహెచ్‌ఓలు, డిపిఓలు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సహకారం ఎనలేనిది



చంద్రగిరి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: విద్యార్థుల ఎగుదలకు తల్లిదండ్రులు అందిస్తున్న సహకారం ఎనలేనిదని బ్లూమింగ్ బడ్స్ స్కూల్ చైర్మన్ బి.హితేంద్రనాథ్ రెడ్డి కొనియాడారు. స్థానిక ఆర్ఎఫ్ రోడ్డులోని బ్లూమింటగ్ బడ్స్ స్కూల్లో శుక్రవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో 2026 ఏడాదికి సంబంధించిన 5వ ఏట బ్లూమింగ్ బడ్స్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వివిధ పోటీలు, విద్య, క్రీడలు, ప్రదర్శనల్లో విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు ఆయన అవార్డులు అందజేసి అభినందించారు. వార్షికోత్సవ వేడుకలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి, ఇన్‌చార్జ్ సుమతి, టీచర్స్, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించండి

-ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



తిరుపతి, ఏప్రిల్ 24ప్రభాతవార్త: నగర పాలక సంస్థ పరిధిలో ప్రతి రోజు నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించి, ప్రజలకు సురక్షి తమైన మంచినీరు అందించాలని ఇంచార్జి కమిషన్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరం లోని తాతయ్య గుంట, మల్లయ్యకుంట కట్ట, గోదాదేవి మార్గం, అంకురా రోడ్డు తదితర ప్రాంతాలను ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, హెల్త్ అధికారులతో కలసి ఇంచార్జి కమిషనర్ పరిశీలించారు. కాలువల్లో చెత్త ఎక్కువగా ఉందని, నీరు తగినన్ని సరఫరా చేయాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో నీటి అవసరం ఎక్కువగా ఉంటుందని, ప్రజలకు సరిపడేన్ని నీరు సరఫరా చేయాలని తెలిపారు. అలాగే ప్రతి రోజు నీటి సాంద్రత పరీక్షలు చేయాలని తెలిపారు. ఖాళీ స్థలాల్లో ఉన్న చెత్తను తొలగించి, ప్లాట్ వారికి నోటీసులు ఇచ్చి, నగదు వసూలు చేయాలని సూచించారు. గంగమ్మ ఆలయం వద్ద పారిశుద్ధ్య పనులను పరిశీలించి, జాతరలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఇంచార్జి కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, డి.ఇ.లురాజు, లలిత, ఏసిపిలు మూర్తి, పార్వతి ప్రియ, రెవిన్యూ అధికారులు, సచివాలయ, పారిశుద్ధ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

గొంతెండుతున్న గ్రామాలు...మంచినీటికి కట కట

తొట్టంబేడు ఏప్రిల్ 24 ప్రభాతవార్త : వేసవి ఎండలు దడపుట్టిస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. మంచినీటి కోసం జనం తల్లడిల్లుతున్నారు. కొన్ని గ్రామాలకు స్వచ్ఛంద సేవా సంస్థలు మంచినీటిని సరఫరా చేస్తున్నాయి. అయినా సమస్య తీరటం లేదు. రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారి, జనం దాహార్తిని తీర్చలేకపోతున్నాయి. నాడు చేసిన పనుల్లో నాణ్యత లేక పైపులైన్ల ఏర్పాటు సక్రమంగా లేకుండా అస్తవ్యస్తంగా మారింది. రక్షిత మంచినీటి పథకాలకు సంబంధించి ట్యాంకర్లు గ్రామం ముందు దిష్టిబొమ్మలుగా దర్శనమిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి చొరవతో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసారు. కానీ మెజారిటి గ్రామాల్లో గత ప్రభుత్వ నిర్లక్ష్యమా అంటూ రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ లేక నేడు శాపంగా మారింది. తొట్టంబేడు మండలం లింగమనాయుడుపల్లి పంచాయతీ, దొమ్మరమిట్ట గ్రామం మంచినీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆరోపించారు. దొమ్మర మిట్ట గ్రామంలో సుమారు 40 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని ఇక్కడ మంచినీటి ట్యాంకు రిపేర్‌లో ఉంటే పైపుల్లో నీరు ఆగి ఆగి సన్నగా వస్తున్నాయని అది చాలీచాలని నీళ్లతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నామన్నారు. దీనిపై పంచాయతీ అధికారులకు విన్నవించి ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయమని విన్నవించగా వారు ససేమిరా అంటున్నారని వాపోతున్నారు. ఇక్కడకు ఓ స్వచ్ఛంద సేవా సంస్థ ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయగా గొంతులు తడుపుకుంటున్నామని మహిళలు వివరించారు.

జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు... తేడా ప్రజలకు తెలిసింది

మాజీ మంత్రి ఆర్.కె.రోజా

పుత్తూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. అమెరికాలోని మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ లూయిస్ మహాత్మా గాంధి సెంటర్‌లో స్థానిక వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్కెరోజాతో ఆత్మీయ పలకరింపు అనే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పాలనకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనకు వున్న తేడాను ప్రజలు స్పష్టంగా తెలుసుకున్నారని తెలిపారు. రెండేళ్లు కూడా కాకముందే చంద్రబాబు హామీలు నీటి మూటలని ప్రజలు గ్రహించారన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలపై అరాచకాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి ఓటేసి తప్పు చేశామని ప్రజలు కలవరపడుతున్నారని, మళ్లీ రాష్ట్రంలో వైసిపి గెలిచి జగనన్న ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో వచ్చిన వారందరినీ పేరు పేరునా ఆమె ఆత్మీయంగా పలకరించి, వారితో ఫోటోలు తీసుకున్నారు. ఆర్కెరోజాతో సమయం గడపడం తమకు ఎంతో సంతోషంగా వుందని వారంతా పేర్కొన్నారు.

శీనయ్య మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ డిమాండ్



తిరుపతి హెల్త్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా, దక్కిలి మండలం ఎగువ లింగసముద్రం ఎస్టీ యానాది కాలనీకి చెందిన గిరిజనుడు బుట్ల శీనయ్య (ఉరఫ్ అంకయ్య) మృతిపై హత్య కేసు నమోదు చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారపు తండల వడ్డీ చెల్లించలేదన్న కారణంతో అదే గ్రామానికి చెందిన దశరథ నాయుడు ఈ నెల 15న మధ్యాహ్నం సమయంలో మేకలు మేపుకుంటున్న శీనయ్యపై రాయితో దాడి చేశాడని ఆరోపించారు. ఈ ఘటనలో శీనయ్య భార్య చెంచమ్మపై కూడా దౌర్జన్యం జరిగిందని తెలిపారు. దాడిలో శీనయ్యకు తీవ్ర గాయాలు కావడంతో 17న ఇంటి వద్ద మృతి చెందినట్లు పేర్కొన్నారు. చెంచమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, తరువాత ప్రజాసంఘాల ఆందోళనలతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుగా మార్చినట్లు తెలిపారు. అయితే ఇది స్పష్టమైన హత్యగా పరిగణించి బిఎన్ఎస్ సెక్షన్ 103 (ఐపీసీ 302) కింద కేసు నమోదు చేసి నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అధిక వడ్డీ వసూలు చేస్తున్న దశరథ నాయుడుపై మనీలాండరింగ్ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. మృతుడి భార్య చెంచమ్మకు వ్యవసాయ భూమితో పాటు పక్కా ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ పెనుమూరు గురప్ప, రాష్ట్ర కార్యదర్శి కొల్లగుంట ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు కె. వెంకటేష్, వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి జోరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 24న బాక్సింగ్ జిల్లా స్థాయి శాప్ లీగ్ పోటీలు



తిరుపతి క్రీడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలోని స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శాప్ లీగ్స్ జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపికలు శుక్రవారం తిరుపతి శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలురు, బాలికలు, శిక్షకులు, సిబ్బంది కలిపి సుమారు 150 మంది పాల్గొన్నారు. అలాగే జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి సురేంద్ర ముఖ్య అతిథిగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి యన్. శశిధర్ హాజరయ్యారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాక్సింగ్ క్రీడాకారులు తదుపరి జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ పోటీల ద్వారా జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసి, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడమే లక్ష్యంగా, ఇటువంటి కార్యక్రమాలు యువతలో క్రీడలపై ఆసక్తిని పెంచి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి యన్. శశిధర్ పేర్కొన్నారు.

సీతకాలువపై అధికారులకు ఎందుకు శీతకన్ను

ఏర్పేడు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ఏర్పేడు మండలంలోని గుడిమల్లం గ్రామానికి సమీ పంలో వర్షాకాలం ఉధృతంగా ప్రవహించే సీతకాలువపై నాయకులు, అధికారులు ఎందుకో శీతకన్ను వేసారు. వర్షాకాలం గుడిమల్లం గ్రామానికి వెళ్ళాలన్నా, మొదటి శివాలయం పరశురామేశ్వరుని ఆలయానికి వెళ్ళాలన్నా ఈ సీత కాలువ అవరోధంగా ఉంది. చినుకుపడితే చాలు ఇక్కడ దాటనివ్వదు. గత కొంత కాలంగా రోడ్డు సమీపంలోని కట్ట నిర్వహణ లేక ధ్వంసం అయ్యింది. ఈ ఏడాది వర్షాకాలం వరదలకు ఇక్కడ సీత కాలువ దాటనివ్వలేదు. అయితే వర్షపు నీరు తగ్గిన తరువాత పరిస్తితి పరిశీలిస్తే ఇక్కడ చెక్‌డ్యాం కట్టడం బాగా దెబ్బతిన్నది. కానీ ఇరిగేషన్ అధికారులు ఎందుకోదీనిని బాగు చేయాలనే తలంపే రాలేదు. ఈ ఏడాదిలో ఈ మార్గంలో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పలుమార్లు పర్యటించారు. సమస్యలపై ఎంతో అవగాహన పరిష్కారంపై పట్టు ఉన్న నాయకుని దృష్టికి ఈ ప్రాంత నాయకులు తీసుకురావాలి. కానీ ఎందుకో ఈ కాలువపై నాయకుల శీత కన్ను వేసారు. ఇప్పటికైనా పరిశీలించి పరిష్కరించాలని బాగు చేసి రాకపోకలకు వర్షాం అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నారు.

క్రమశిక్షణ, నిబద్ధతే విజయానికి మార్గం : జిల్లా ఎస్పీ



తిరుపతి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ప్రొబేషనరీ సబ్‌ఇన్‌స్పెక్టర్లకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం. పోలీస్ వృత్తి కేవలం ఉద్యోగం కాదు.. అది ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత. క్రమశిక్షణ, నిబద్ధతే, విజయానికి మార్గం. జిల్లా ఎస్పీ. ప్రొబేషన్ కాలాన్నిసమర్థంగా వినియోగించుకుని క్షేత్రస్థాయి అనుభవం పెంపొందించు కోవాలి. స్టేషన్ డ్యూటీ ద్వారా పోలీస్ స్టేషన్ నిర్వహణపై పూర్తి అవగాహన పొందాలి. ప్రజలతో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలి. క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇచ్చి విధులు నిర్వహించాలి. క్రమశిక్షణ రహితాన్ని పాటించని వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అన్నారు. ఈ రోజు తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రొబేషనరీ సబ్‌ఇన్‌స్పెక్టర్ల కోసం ఓరియంటేషన్ సెషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా ఎస్పీ నూతనంగా విధుల్లో చేరిన అధికారులకు సమగ్ర మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన), రవి మనోహర్ చారి (శాంతి భద్రతలు), శ్రీనివాసులు (క్రైమ్స్), గ్రీతా కుమారి (ఎస్‌బి) మరియు సీఐ విక్రమ్ (ఎస్‌బి) పాల్గొన్నారు.

ప్రకటన

కుప్పం ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (PHC) నైట్ వాచ్ మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు క్రింది కేంద్రాల్లో సంబంధిత వైద్యాధికారులను సంప్రదించగలరు:
మల్లానూరు - 9154342317, పైపాళ్యం -9652453875
విజలాపురం - 9381756837, రాళ్ళబూదుగురు - 8333825124
పీర్నమల - 9949421281,
ఆసక్తి గల అభ్యర్థులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల్లోగా సంబంధిత (PHC) వైద్యాధికారిని ప్రత్యక్షంగా కలవాలి.
గమనిక: అభ్యర్థులు తమ వివరాలు మరియు అవసరమైన పత్రాలతో హాజరు కావాలి.
జారీ చేసిన వారు: డిప్యూటీ మెడికల్ & హెల్త్ ఆఫీసర్, కుప్పం డివిజన్